


## ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై దృష్టిపెట్టాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 01, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




# బుజ్జగింపులు.. బెదిరింపులు.. సర్దుబాట్లు

**నామినేషన్ల ఉపసంహరణకు మిగిలింది రెండు రోజులే**

**పొత్తుల విషయంలో ఎటూ తేల్చని కంకి కొడవలి**

**ఏదులాపురంలో ప్రచారాన్ని ప్రారంభించిన పొంగులేటి**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం: మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ముగిసి నామినేషన్ల పరిశీలన సైతం పూర్తయింది.. నేటి నుండి మూడో తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది ..అయితే ఖమ్మం జిల్లాలోని ఏదులా పురం,వైరా, సత్తుపల్లి, కల్లూరు, మధిర మున్సిపాలిటీలలోని మొత్తం 117 వార్డులో గాను 923 నామినేషన్లు దాఖలు కాగా అయ్యాయి కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం కార్పొరేషన్ లోని మొత్తం 16 వార్డుల గాను 1215 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అత్యధికంగా కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 వార్డులకు గాను 750 నామినేషన్లు దాఖలయ్యాయి.

ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఏ దు లాపురం గల 32 వార్డులకు అత్యధిక సంఖ్యలో 241 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నామినేషన్లలో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు ప్రధాన రాజకీయ పార్టీలు ఆయా పార్టీల తరపున అభ్యర్థులను ప్రకటించినప్పటికీ వారికి బీఫారంలు అందజేయలేదు. దీనివలన ఆయా పార్టీల నుండి ఏ అభ్యర్థి రంగంలో ఉంటాడో తెలియని పరిస్థితి నెలకొంది. నామినేషన్లు దాఖలు చేసిన వారు ఎవరికి వారే తామే అభ్యర్థులమంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఒకే పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసిన వారిని నాయకులు బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. మరికొన్నిచోట్ల నామినేషన్లు దాఖలు చేసిన వారిని బెదిరించడం చేస్తుండగా మరికొన్నిచోట్ల



**వార్త ఎఫెక్ట్**

# కబ్జా ఖేల్ ఖతం

**దర్జాగా కబ్జాపై స్పందించిన రెవెన్యూ అధికారులు**

**వార్త వరుస కథనాలతో అప్రమత్తం అయిన రెవెన్యూ అధికారులు**

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం

ఎట్టకేలకు ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసిన వైనంపై రెవిన్యూ అధికారులు స్పందించారు.రఘునాధపాలెం మండలం కోయచలక రెవిన్యూ పరిధిలోని192 సర్వే నెంబర్ లో శ్రీనిధి రియల్ ఎస్టేట్ యాజమాన్యం నక్షత్ర టౌన్ షిప్ పేరుతో వేసిన వెంచర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి...పట్టా భూమితో కలిపి అరవై అడుగుల రహదారిని నిర్మించారు. ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారికి

2వ పేజీలో...







# సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల మ్యాపింగ్

# భుజ్జగింపులు... బెదిరింపులు సర్దుబాట్లు..

(మొదటి పేజీ తరువాయి..)

ఇతర పదవులు ఇస్తామని నమ్మబలు కుతున్నారు. ఏది ఏమైనా ఈ మూడు రోజుల్లో అభ్యర్థులు ఎవరు అనేది స్పష్టం అవుతుంది. అప్పటివరకు తమకు తామే అభ్యర్థులమంటూ నామినేషన్ దాఖలు చేసిన వారు ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు పాలేరు ఎమ్మెల్యే ,రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో శనివారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు ..పలు వీధుల్లో విస్తృతంగా పర్యటించారు. మరోవైపు బిఆర్ఎస్ నాయకులు అభ్యర్థులు ఎంపికల్లోనే నిమగ్నమయ్యారు.

### సిపిఐ సింగిల్ గానా లేక కాంగ్రెస్ తోనా?

అవిభక్త ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీలలో సిపిఐ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగనుందా లేక కాంగ్రెస్ పార్టీతో సీట్ల సర్దుబాటు చేసుకోనుందా అనే విషయంలో ఆ పార్టీ నాయకులు స్పష్టత ఇవ్వడం లేదని ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు పేర్కొంటున్నారు. సింగిల్ గా పోటీ చేస్తున్నామని ఆ పార్టీకి చెందిన నాయకులు ప్రకటించడం నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. కానీ మరోవైపు పలుచోట్ల కాంగ్రెస్ పార్టీతో కలిసి అవకాశాలు లేకపోలేదు. మరోవైపు బీఆర్ఎస్, సిపిఎం పార్టీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు లలో కలిసి పోటీ చేస్తుంది. కానీ కొత్తగూడెం కార్పొరేషన్ లో మాత్రం కాంగ్రెస్ తో కలిసి సిపిఎం పోటీ చేస్తుంది అక్కడ టిఆర్ఎస్ ,సీపీఐ పార్టీలు సింగిల్ గా బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఒక్కొక్క వార్డులో నలుగురు నుండి ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బి ఆర్ఎస్ పార్టీకి చెందిన వారు సైతం ఎక్కువ సంఖ్యలోనే నామినేషన్లు దాఖలు చేశారు .తెలుగుదేశం పార్టీ మాత్రం కాంగ్రెస్ తో కలిసి పోటీ చేస్తుంది.

### ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'.. మావి చేతల పనులు!..
### పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
### కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
### ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

ఏదులాపురం మున్సిపాలిటీ : "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్ల అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

### అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

### చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.

ఉచిత బస్సు ప్రయాణం, ..500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### ఏదులాపురానికి కొత్త హంగులు

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షి స్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

### సక్రమంగా మున్సిపల్ నామినేషన్లు

మున్సిపల్ ఎన్నికల కోసం దాఖలైన నామినేషన్లు అన్ని సక్రమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఖమ్మం జిల్లాలోని అయిదు మున్సిపాల్టీల్లోని మొత్తం 117 వార్డులకు మొత్తం 776మంది అభ్యర్థులు 787 నామినేషన్లు దాఖలు చేయగా అందులో అన్ని సక్రమంగానే ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. మూడు రోజులుగా దాఖలైన నామినేషన్లను శనివారం స్క్రూట్నీ చేశారు.ఏదులాపురం మున్సిపాల్టీలోని 32 వార్డులకు 202 మంది అభ్యర్దులు 206 నామినేషన్లు వేయగా అన్ని సక్రమంగానే ఉన్నట్లు అదికారులు గుర్తించారు. అదేవిధంగా వైరాలోని 20 వార్డులకు 155,సత్తుపల్లిలోని 23 వార్డులకు128, కల్లూరులోని 20 వార్డులకు133,మధిరలోని 22 వార్డులకు165 నామినేషన్లు రాగా అన్ని సక్రమంగానే ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.ఒక్కే అభ్యర్ధి పలు సెట్లను దాఖలు చేయగా వాటిని తిరస్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఏదు మున్సిపాల్టీ పరిధిలోని 117 వార్డులకు దాఖలైన నామినేషన్లను పార్టీల వారిగా చూస్తే బి ఎస్ పి5,బిజెపి 107,సిపిఎం 36, కాంగ్రెస్ 295,బి ఆర్ ఎస్ 217, టిడిపి 11,వై సి పి 1, గుర్తింపు లేని పార్టీలు 61(ఇందులో సిపిఐ కూడా ఉన్నాయి),స్వతంత్ర అభ్యర్థులు 54మంది నామినేషన్లు వేశారు. చెల్లుబాటు అయిన నామినేషన్ల పై ఆదివారం అప్పీళ్ళను స్వీకరించి, వచ్చిన అప్పీళ్ళపై సోమవారం పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 3న (మంగళవారం) మధ్యాహ్నాం మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం ఉంటుంది.అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను,వారికి కేటాయించిన గుర్తుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తారు.

---

# పొత్తుల్లుల్లేవ్...

**ఒంటరిగా బరిలో అధికార పార్టీ.?**

**పొత్తులొద్దంటున్న మంత్రి**

**పొత్తుల కోసం ఎదురుచూస్తున్న ఇతర పార్టీలు**

**కార్పొరేషన్ చైర్మన్ సీటు వైపే అందరి చూపు**

**కార్పొరేషన్లో సిపిఐ కి గట్టి పట్టు**

కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త

కార్పొరేషన్ ఎన్నికల సమయం ఆసన్నమైంది... ఇంకా కొన్ని రోజుల్లో కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేటర్లు తమ పదవులను అలంకరించనున్నారు. అయితే కార్పొరేషన్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు పెద్ద సవాల్ గా మారాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో నిమగ్నమైన పార్టీలన్నీ వెనివెంటనే కార్పొరేషన్ ఎన్నికలు రావడంతో అభ్యర్థులను బరిలో నిలిపి నామినేషన్లు దాఖలు చేయించాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన పార్టీలు ఆ ఎన్నికల్లో తాము చేసిన తప్పిదాలు పొరపాట్లను సరి చేసుకుంటూ ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో అవి పునరావృతం కాకుండా ప్రజల్లోకి ప్రచారమనే ఆస్త్రాన్ని ప్రయోగిస్తూ విజయం సాధించేలా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. కచ్చితంగా బలమైన అభ్యర్థులు ఎవరు... గెలిచేవారు ఎవరు అని బేరీజు వేసుకుంటూ గెలుపు గుర్రాలను ఎంపిక చేసి పార్టీ బీ ఫారంతో నిలబెట్టినట్లు అర్థమవుతుంది. అయితే ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఉన్నాయా లేక ఒంటరిగా బరిలో నిలవనుందా ? ఇవన్నీ నామినేషన్ల విత్ డ్రా తర్వాత బహిర్గతం కానుంది. అయితే ఈ లోపే ప్రధాన పార్టీలన్నీ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి సంధి కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుకుంటున్నట్లు తెలుస్తోంది. పొత్తులు పొసగి కచ్చితంగా కార్పొరేషన్ పీఠాన్ని అధిష్టించాలని లక్ష్యంతో అన్ని పార్టీలు ఎన్నికల రణరంగంలో దూసుకుపోతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి చుక్కలు చూపించాలని ఉద్దేశంతో ప్రతిపక్ష నిద్రపక్ష పార్టీలన్నీ ఏకం కానున్నాయా లేక అతిర అధికార పార్టీతో పొత్తులు పెట్టుకుంటాయా... పంచాయతీ ఎన్నికల్లో జరిగినట్లు అధికార పార్టీ సింగిల్ గా బరిలో నెలలు ఉందా అనే విషయాలు విత్ డ్రా ల తర్వాత వెల్లడి కానుంది.

### ఒంటరిగానే బరిలో అధికార పార్టీ.?

మేము ఏ పార్టీతో పొత్తులేదు... మేము కార్పొరేషన్ ఎన్నికల బరిలో ఒంటరిగానే పోరాటం చేస్తాం. అన్ని స్థానాలను కైవసం చేసుకుని కార్పొరేషన్ పీఠాన్ని అధిష్టించనున్నట్లు అధికార పార్టీ నాయకులు చెప్పకనే చెప్తున్నారు. అయితే కొన్ని పార్టీలు అధికార పార్టీ తోపు పొత్తు పెట్టుకుని కొన్ని కార్పొరేట్ స్థానాలు ఆశించేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. తమ పార్టీలో ఏ ఏ స్థానాల్లో బలంగా ఉన్నాయో అధికార పార్టీతో పొత్తు పెట్టుకుంటే తమ అభ్యర్థులను కూడా గెలుస్తారనే ధీమాతో అధికార పార్టీ మంత్రులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అధికార పార్టీ మాత్రం పంచాయతీ ఎన్నికల్లో ఉన్నట్లుగానే ఈసారి కూడా కార్పొరేషన్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు సీనియర్ నాయకులు వెల్లడిస్తున్నారు.

### పొత్తులు వద్దంటున్న మంత్రి

మాకు ఎలాంటి పొత్తులు వద్దు.. అన్ని స్థానాల్లో అభ్యర్థులందరూ గెలిచి తీరుతారంటూ జిల్లా మంత్రి స్పష్టం చేస్తున్నారు. అధికారంలో మా పార్టీ ఉంది కాబట్టి మేము చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారని... పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిందని అదే విధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా 60 స్థానాలను గెలుచుకుంటామని, మున్సిపల్ ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలు మావేనంటూ మంత్రి సీనియర్ నాయకులతో చర్చించినట్లు తెలుస్తోంది. పొత్తుల కోసం ఏ పార్టీ వచ్చిన వాటిని కలుపుకొని ఎన్నికల బరిలో మరింత ముందుకు సాగు తారా లేక మంత్రి చెప్పినట్టుగానే పొత్తులు లేకుండా సింగిల్ గా బరిలో ఉండి కార్పొరేషన్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుం టారా అనే విషయాలు విత్ డ్రా తర్వాత వెల్లడి కానుంది.

### పొత్తుల కోసం ఎదురుచూస్తున్న ఇతర పార్టీలు...

జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు అశ్వరావుపేట ఇల్లందు మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల్లో బరిలో ఉన్న ఇతర పార్టీల అభ్యర్థులు పొత్తుల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ లేక టిఆర్ఎస్ బిజెపి సిపిఐ పార్టీలలో ఏదో ఒకదానితోనైనా పొత్తు పెట్టుకుని తాము పోటీ చేస్తున్న స్థానం నుంచి గెలవాలని ఆశతో ఇతర పార్టీలు చూస్తున్నట్లు తెలుస్తోంది.

### కార్పొరేషన్ పై పంచాయితీ ప్రభావం?

ప్రస్తుతం జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు తీవ్ర ప్రభావం చూపనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఎవరిని పాచికలు విసిరినా చాలా వరకు అధికార పార్టీయే సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ప్రజలు అధికార పార్టీకి పట్టం కట్టనున్నారా.? లేక గతంలో పనిచేసిన మాజీలు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తే వారికి అవకాశం కల్పిస్తారా అనే విషయాలు మరి కొన్ని రోజుల్లో బెల్లడి కానున్నాయి ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికల ఫలితాలే కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపి అధికార పార్టీ వైపే ప్రజలు మొగ్గుచూపు తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

### కార్పొరేషన్లో సిపిఐ కి గట్టి పట్టు...

స్థానికంగా సిపిఐ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అధికారంలో ఉండడం.. అదేవిధంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ధీటుగా సిపిఐ ఒంటరిగా బరిలో నుంచి ఎక్కువ స్థానాలను కల్వసం చేసుకుంది. అదేవిధంగా కార్పొరేషన్ లో కూడా సిపిఐ పార్టీకి గట్టిపట్టు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలు సిపిఐ వైపు ఆదరణ చూపుతున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నట్లు అర్థమవుతుంది.

### నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి...

జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈనెల 28, 29, 30 తేదీల్లో అధికారులు నామినేషన్లు స్వీకరించారు. అశ్వారావుపేటలో 22 వార్డులు, కొత్తగూడెంలో 60 డివిజన్లు, ఇల్లందులో 24 వార్డులు కలిపి మొత్తం 106 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి 1075 మంది అభ్యర్థులు 1271 నామినేషన్లను అందజేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో 136 మంది అభ్యర్థులు 146 దరఖాస్తులు, కొత్తగూడెం కార్పొరేషన్ లో 697 మంది 806 నామినేషన్లను, ఇల్లందు మున్సిపాలిటీలో 242 మంది అభ్యర్థులు 319 నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా వ్యాప్తంగా బహుజన్ సమాజ్ పార్టీ నుండి 10 మంది, భారతీయ జనతా పార్టీ నుండి 123 మంది, సిపిఐ నుండి 125 మంది, సిపిఐ ఎంఎల్ పార్టీ నుండి 11 మంది, కాంగ్రెస్ నుండి 382 మంది, టిఆర్ఎస్ నుండి 328 మంది, జనసేన పార్టీ నుండి 39 మంది, స్వతంత్ర అభ్యర్థులు ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీలు నుండి 253 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 1271 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ వివరాలను అధికారులు వెల్లడించారు.

---

# కబ్జా ఖేల్ ఖతం...

(మొదటి పేజీ తరువాయి..)

ఆనుకుని వెంచర్ అంటూ నమ్మబలికే ప్రయత్నం చేశారు. వాస్తవానికి నక్షత్ర టౌన్ షిప్ ప్లాట్ల వద్దకు వెళ్లాలంటే రెండున్నర కిలోమీటర్లు దూరం నుంచి అనుమతులు పొందారు. కొనుగోలు దారులను బురిడీ కొట్టించి కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు ప్రభుత్వ భూమిని తమ భూమిగా బూచీ చూపించారు.రైతు తుళ్లూరు శ్రీనివాస రావు నక్షత్ర టౌన్ షిప్ చేసిన అక్రమ రహదారిపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నక్షత్ర టౌన్ షిప్ మోసపూరిత రహదారి అంశం వెలుగులోకి వచ్చింది. దాంతో శనివారం రఘునాధపాలెం మండల రెవిన్యూ అధికారులు కబ్జా చేసి రహదారి నిర్మించిన ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా కంచె వేసారు.కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

# కార్పొరేషన్ లో మొత్తం 796 నామినేషన్లు

**॥ నామినేషన్లు తిరస్కరణ**

కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం రాత్రి తో ముగిసింది. దీంతో అధికారులు శనివారం నామినేషన్ల పరిశీలన చేపట్టారు, అభ్యర్థులు, ప్రతిపాదితుల సమక్షంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు అన్ని నామినేషన్లను పరిశీలించారు. వివిధ కారణాల చేత సరైన పత్రాలు జతపరచని కారణంగా 11 నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిసింది. అయితే మొత్తం 60 డివిజన్లకు గాను 807 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వాటిలో 11 నామినేషన్లు తిరస్కరించగా వీటిలో కాంగ్రెస్ అయిదు, సిపిఐ 2, బిఆర్ఎస్ ఒకటి, స్వతంత్ర మూడు నామినేషన్లు ఉన్నాయి. తిరస్కరణ తర్వాత మొత్తం 796 నామినేషన్లు అర్హత సాధించాయి.

# సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి తరపున ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల రాజకీయ పార్టీలకు అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ ఫారం 6, 6ఏ, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండల స్థాయి సీఎం కప్ విజేతలకు అభినందనలు

*వైరా రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

వైరా మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు శనివారం రెబ్బవరం గ్రామం లో ముగిసాయి,రెబ్బవరం గ్రామ సర్పంచ్ శ్రీమతి వేల్పుల జ్యోతి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవం లో ముఖ్య అతిథి వైరా మండల విద్యా శాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, క్రీడా స్ఫూర్తి గొప్పదని గెలుపు ఓటములను తట్టుకునే శక్తి ఆటల వల్ల





వస్తుందనీ,పల్లెల నుండి ప్రతిభా వంతులైన క్రీడాకారులను వెలికి తీయడానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ద్వారా ఆటలను ప్రోత్సహించి. క్రీడా రత్నాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్న దనీ గ్రామాలలోని యువతీ యువకులు అందరూ ఈ అవకాశం ఉపయోగించుకుని క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ సందర్భం గా బాలుర కోకో,కబడ్డీ,వాలీబాల్ పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు రెబ్బవరం, కేజీ సిరిపురం,; గరికపాడు, కేజీ సిరిపురం;రెబ్బవరం,గరికపాడు లో పొందాయి.అలాగే అమ్మాయిల విభాగం లో కోకో, కబడ్డీ,వాలీబాల్ పోటీలలో ప్రథమ ద్వితీయ బహుమతులు రెబ్బవరం ,గరికపాడు,రెబ్బవరం,గన్నవరం;రెబ్బవరం,సిరిపురం లు సాధించాయి.గెలుపొందిన వారికి సీఎం కప్ తో పాటు,మెడల్స్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో రెబ్బవరం గ్రామ ఉప సర్పంచ్ బత్తుల శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ఎం వెంకట్రావు,ఆటల నిర్వాహకులు పీడీ చంద్రశేఖర్,ఎస్వంత్, అన్ని పాఠశాలల పీడీ లు,గ్రామస్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకే వార్డు.. ఒకే అభ్యర్థిని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున నామినేషన్ దాఖలు

**వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓ విచిత్ర పరిస్థితి నెలకొంది.**

*వైరా టౌన్ జనవరి 31 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓ విచిత్ర పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీలోని ఒక వార్డుకు ఓ అభ్యర్థిని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తరఫున రెండు నామినేషన్లు వేయటం ప్రస్తుతం చర్చనియాంశమైంది. ఒకే వార్డులో ఒకే అభ్యర్థిని రెండు బద్ధ శత్రువులైన పార్టీల తరఫున నామినేషన్ వేయటంలో వ్యూహం దాగి ఉందని చెబుతున్నారు. వైరా మున్సిపాలిటీలోని లాలాపురం గ్రామంలో ఉన్న 19వ వార్డుకు శుక్రవారం దామా ఉమ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పేర్లతో రెండు వేర్వేరు నామినేషన్లు వేయటం విశేషం. ఒకే వార్డులో ఆమె రాజకీయంగా ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పేరును నామినేషన్ పత్రాల్లో పూరించి రెండు నామినేషన్లు వేశారు. అధికారులు విడుదల చేసిన నామినేషన్ అభ్యర్థుల జాబితాలో 176వ క్రమ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ పేరుతో, 178 వ క్రమ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ పేరుతో నామినేషన్లు వేశారు. అయితే ఈ విషయంపై ధామ ఉమ భర్త వెంకటేశ్వర్లు తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. తాను టిడిపి పార్టీ అభిమానినని పేర్కొన్నారు. తమకు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఏ పార్టీ నుంచి బీఫామ్ ఇచ్చిన ఆ పార్టీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రెండు పార్టీలు తమకు టికెట్ కేటాయించటంలో స్పష్టత ఇవ్వకపోవడంతోనే రెండు పార్టీల పేరుతో నామినేషన్ వేసామని వివరించారు.



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Khammam District | | | | |
| Ward - 19 | 30/01/2026 | CHINTHA NIPPU SULOCHA NA | CHALAPATHI RAO | 48 | Housewife.Lalapuram Village, Wyra Municipality 507165 | UR(W) | 984 | Paasan gulapati Ramesh | 649 |
| Ward - 19 | 30/01/2026 | DAAMA UMA | VENKATESW ARLU | 55 | Housewife,5-165, Lalapuram, Khammam District 507165 | UR(W) | 1070 | Nageswara rao daama | 884 |
| Ward - 19 | 30/01/2026 | CHINTHA NIPPU SWARNAL ATHA | CHINTHANIP PU RAMARAO | 37 | Other,H.No 1-51, Lalapuram Khammam District, Wyra Mandal, Telangana | UR(W) | 762 | Chintha nippu Ramara o | 761 |
| Ward - 19 | 30/01/2026 | UMA DAMA | VENKATESW ARLU | 55 | Housewife,H.No.5-165, Lalapuram, Konerla Mdl. | UR(W) | 1070 | Maddinn i Apparao | 752 |
| Ward - 19 | 30/01/2026 | PASANGU LAPATI GOWTHA MI | SUDHAKAR | 35 | Housewife,H.No.6-155/1 | UR(W) | 655 | Anabath ula Venkata Ramana | 896 |
| Ward - 19 | 30/01/2026 | CHINTHA NIPPU SULOCHA NA | CHALAPATHI RAO | 48 | Housewife.Lalapuram Vi, Wyra Municipality | UR(W) | 984 | Anumol u Ramara o | 809 |
| Ward - 19 | 30/01/2026 | DAMA LAKSHMI | NAGESWAR A RAO | 60 | Housewife,H.No.6-211/6, Lalapuram, Sivaru Venkatapuram, Khammam Dist | UR(W) | 885 | Pasang ulapati Muthaia h | 662 |
| Ward - 20 | 29/01/2026 | GOLLAMA NDALA VIJITHA | GOLLAMAND HALA VIJAY KUMAR | 38 | Housewife,H. No. 8-23, Shivalayam Road, Wyra | SC(W) | 1051 | Gollama ndala Babu | 1052 |
| Ward - 20 | 29/01/2026 | MODUGU LALITHA | MODUGU LAKSHMAIA H | 50 | Housewife,H.NO 7-424/4, Indira Nagar SC Colony Wyra | SC(W) | 904 | Banoth Kishore | 493 |
| Ward - 20 | 29/01/2026 | INDIRAA THAPPET A | RAVI KUMAR | 49 | Housewife,H.No 8-20, Wyra, Pincode 507165 | SC(W) | 763 | Samadh anam Adhuri | 715 |
| Ward - 20 | 29/01/2026 | ADHURI RADHA | ADHURI PREM PRASAD | 41 | Housewife,H.NO 7-351, Indira Nagar Colony, Shanthi Nagar, | SC(W) | 922 | Pingali Muttaiah | 830 |

# ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఆన్లైన్లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లోడబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్రప్రదేశ్ ర్నాష్టలోని వైజాగ్ సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను 1,80,000 " రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన ఉమా శంకర్ 35 సం: హేమలత 35 సం: లను , వైజాగ్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.సైబర్ క్రైమ్ డి.ఎస్పీ, ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు న్రజిత్ కుమార్ , విజయకుమార్,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ ప్రసాద్ ,అఫ్సనా పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

*కల్లూరు, జనవరి 31. ప్రభాతవార్త*

కల్లూరు మండలం లింగాలకు చెందిన మేకల రమేష్ (43) గత 15 రోజుల క్రితం లింగాల గ్రామంలో రోడ్డుపై నుంచి ఇంటిలోకి వెళుతున్న సమయంలో తల్లాడ మండలం కుర్నవల్లి కి చెందిన కారు ఢీకొట్టడంతో తీవ్రగాయాలైన అతనిని ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యం పొందుతూ శనివారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబీకులు గ్రామస్తులు తెలిపారు. పేద కుటుంబం కావడంతో అనాథలుగా మారి కుటుంబం వీధిన పడింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఓదార్పుని ధైర్యాన్ని ఇచ్చారు. కల్లూరు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కష్టపడి చదివితే అవకాశాలు కోకొల్లలు

**చదువుకు మించిన శక్తి ఏదీ లేదు**

**కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోండి**

**ఉన్న ఊరు కన్న తల్లిదండ్రులను ఎవరు మరవద్దు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు**

**ఫోన్లకు బానిసలు కావద్దు కామేపల్లి పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ ఏలూరి దుర్గా**

*కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :*

విద్యార్థులు కష్టపడి చదివితే అవకాశాలు కోకోలలని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని, ఎన్ఆర్ఐ ఏలూరి దుర్గా అన్నారు.శనివా రం స్వగ్రామంలోని తాను చదువుకున్న పాఠశాలను తండ్రి రాధయ్య, తల్లి, గ్రామస్తులతో కలిసి సందర్శించారు.నాటి జ్ఞాపకాలను విద్యార్థులు, ఉపాధ్యాయుల తో పంచుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, ఉపాధ్యాయులు శాలువా కప్పి పూర్వ విద్యార్థినిని ఘనంగా సన్మానించారు.పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం ఉం టుందని దుర్గా స్పష్టం చేశారు.అనంత రం విద్యార్థులను ఉద్దేశించి దుర్గా మాట్లాడారు.చదువుకు మించిన శక్తి, ఆయుధము మరొకటి లేదని అన్నారు.విద్యార్థులు ప్రాథమిక దశ నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.చక్కగా చదివి రాణించి భావి జీవితాన్ని బంగారు మ యం చేసుకోవాలని కోరారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులను గౌరవించాలని,సెల్ ఫోన్లకు,సోషల్ మీడియాలో వచ్చే చెడుకు బానిసలు కావద్దని అన్నారు. ఉన్న ఊరును కన్న తల్లిదండ్రులను ఎవ్వరు కూడా మరువ వద్దని అన్నారు. అందరితో మంచిగా ఉంటే అందరూ మీ పట్ల మంచిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్ద ని కోరారు.జీవితం చాలా పెద్దదని పైగా అందమైనదని గుర్తు చేశారు. పెద్ద పెద్ద కలలను కని ఆ కలలను చదువు ద్వారా సాహకారం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు గొట్టుపర్తి శివాజీ, దమ్మాలపాటి శివాజీ, భూక్య శ్రీను నాయక్, అజ్మీర హరి నాయక్, కేశగాని నాగయ్య,కోటగిరి రాము,నాగేశ్వరరావు పాల్గొన్నారు.






# కాలువ లోకి దూసుకెళ్లిన స్కూటీ, తల్లి,కూతురుకు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

కోదాడఖమ్మం హైవే సర్వీస్ రోడ్డులో ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు పంట కాలువ లోకి స్కూటీ పల్టీకొడుతూ దూసుకెళ్లింది.



దీంతో తల్లి, కూతురుకు తీవ్ర గాయాలైన ఘటన నేలకొండపల్లిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు, ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి గ్రామంకు చెందిన తల్లి, కూతురు శనివారం స్కూటీ పై హైవే పక్కన సర్వీస్ రోడ్డులో బోదులబండ వైపు వెళ్తున్నారు. వెనక నుంచి లారీ వేగంగా వస్తుండుగా పక్కకు జరిగే క్రమంలో స్కూటీ అదుపు తప్పి డ్రైనేజీ లేకపోవటంతో కాలువ లోకి దూసుకెళ్లింది. సిమెంట్ ర్యాంపు కావటంతో స్కూటీ పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురుకు తీవ్ర గాయాలైయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి కాలువలోకి దిగి క్షతగాత్రులను, స్కూటీ ని బయటకు తీశారు. ఇరువురును స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో చేర్చి ప్రథమ చికిత్స చేయించారు.

# కాపర్‌వైర్ చోరీకి పాల్పడుతున్న నిందితుల అరెస్ట్

**చాకచక్యంగా పట్టుకున్న దమ్మపేట పోలీస్‌లు**

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*

కాపర్ వైర్‌లు చోరీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను దమ్మపేట పోలీస్‌లు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు శనివారం దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ సతీష్‌కుమార్ నిందితులను మీడియా ముందు హాజరు పర్చి తెలిపిన వివరాలు వెల్లడించారు. ఆంధ్రాలోని కాకినాడ జిల్లా పత్తిపాడుకు చెందిన పల్లా లోవరాజు, పారుపాకకు చెందిన రేఖ సుధీర్, వేములూరుకు చెందిన సారిక సురేష్ అనే ముగ్గురు నేరస్థులు దమ్మపేట మండలంలో దొంగలించిన ట్రాన్స్‌ఫార్మర్‌ల 90 కిలోల కాపర్‌వైర్‌ను దమ్మపేటలో చెట్ల పొదల్లో ఉంచి వెళ్ళిపోయారు. డబ్బులు అవసరమైన శనివారం కారులో దమ్మపేట వచ్చి కారు డిక్కీలో పెట్టుకొని రాజమండ్రిలో అమ్ముకుందామని తరలిస్తుండగా ఎసఐ సాయి కిషోర్‌రెడ్డి తన సిబ్బందితో అచ్యుతాపురం క్రాస్‌రోడ్‌లో వాహన తనిఖీలు చేస్తుండగా సదరు నిందితులను పట్టుకున్నారు. ముగ్గరు నేరస్థులు తాపీ పనిచేసుకునే వారు కాగా జల్సాలకు అలవాటు పడ్డ వారు ట్రాన్స్‌ఫార్మర్‌ల కాపర్ వైర్ చోరీ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిపై కొవ్వూరు పోలీస్‌లు 18 కేసుల్లో అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్‌కు పంపడం జరిగింది. నిందితుల వద్ద 90 కేజీల రాగి తీగ, సెల్‌ఫోన్స్, రాగి తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకోగా ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు గాను ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్‌తో పాటు డిఎస్పీ, సిఐ నాగరాజు దమ్మపేట ఎసఐ సా యి కిషోర్‌రెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, రామక ష్ణరెడ్డిలను అభినందించారు.





# విద్యార్థులకు గిరిజన సాంప్రదాయాలు అర్థమయ్యేందుకు మ్యూజియం దోహదం


**- పాల్వంచ పీఎం శ్రీ జడ్పీ పాఠశాల హెచ్ఎం రమ**

భద్రాచలం ప్రభాతవార్త :





ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో అనాదికాలం నుండి నేటి వరకు గిరిజనులు ఆచరించిన అన్ని కళాఖండాలు పొందుపరచడం వలన విద్యార్థినీ విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడమే వారి పాఠ్యాంశాలలో కూడా వారికి ఉపయోగపడుతుందని పాల్వంచ పీఎం శ్రీ జడ్పీ పాఠశాల హెచ్ఎం రమ అన్నారు. శనివారం పాల్వంచ పి.ఎం.శ్రీ జడ్పీ పాఠశాల విద్యార్థినిలు స్కూల్ ప్యాకేజీలో భాగంగా గిరిజన మ్యూజియం సందర్శనకు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు 12 మంది ఉపాధ్యాయనీలు సందర్శించి మ్యూజియంలోని అన్ని కళాఖండాలను విద్యార్థినిలకు చూపించి పాత తరం గిరిజనులు ఆచరించిన సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గురించి విద్యార్థినిలకు వివరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పాతతరం ఆదివాసి గిరిజనులు ఉపయోగించిన వేట వస్తువులు, ఆయుధాలు, ఈటెలు, ఇల్లులు, సంగీత పరికరాలు, తబలా, డోలక్, సారంగి, అడవిలో దొరికే కరక్కాయలు, ఇప్పపువ్వులు, తేనెతో పాటు అన్ని అంశాలు కులంకషంగా తెలుసుకునే విధంగా అమర్చడం చాలా బాగున్నాయి అని అన్నారు. అలాగే వారు పూజించే దేవతలు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని, చిన్నారుల క్రీడా స్థలం, బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింటు, పాత తరం ఇండ్లు ఆకర్షణీయమైన నందనవనం లాంటి గార్డెన్ చూపర్లకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కాలక్షేపానికి మంచి సౌకర్యవంతంగా ఉందని అన్నారు. పాత తరం గిరిజనుల మ్యూజియం ఏర్పాటుచేసిన పీవోకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం నిర్వహకురాలు మాధవి, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయినీలు టి. మాధవి, లక్ష్మి ౖ, పద్మ, కమల, శోభ, దేవి, సరళ, బి. మాధవి, లక్ష్మీ ౖకాంతమ్మ, అనంతలక్ష్మి, శారద కుమారి మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# క్రాంతి విద్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలంలోని క్రాంతి విద్యాలయంలో శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోడ్డు భద్రత అధికారులు ఎం.డి ఫారూక్ , బి. రాజశేఖర్ రెడ్డి హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు ,వినియోగం జీబ్రా క్రాసింగ్ ఉపయోగించడం వంటి నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను తమ జీవితంలో అమలు చేయడంతో పాటు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు నియమాలు పాటించడం అంటే శిక్ష భయంతో కాదు మన ప్రాణాల విలువను గుర్తించి పాటించాల్సిన బాధ్యత అని హెల్మెట్ ధరించడం ,సీట్ బెల్ట్ పెట్టుకోవడం ,ట్రాఫిక్ సిగ్నల్స్ గౌరవించడం ఇవన్నీ మన భద్రత కోసమే చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగితే విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ పై ఎస్సే రైటింగ్ నిర్వహించి బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి యమ్. ఇసాక్ నోయెల్ 8 వ తరగతి, ద్వితీయ బహుమతి ఎ. దార్నిత లక్ష్మి 9వ తరగతి, తృతీయ బహుమతి యమ్. అనన్య 8 వ తరగతి బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ .హేమ శిల్ప, అధ్యాపక ,అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, రోడ్డు సేఫ్టీ అధికారుల బృందం పాల్గొన్నారు.

# రాబోయే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు: ఎంపీడీవో జమలారెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



రాబోయే వేసవి కాలంలో గ్రామ పంచాయితీలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె జమలారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండలంలోని 18 గ్రామ పంచాయితీ సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులతో వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో, ప్రస్తుతం గ్రామ పంచాయితీలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలపై సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించి సర్పంచులకు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని ట్యాంకులలో నింపే సమయాల్లో నీరు వృధా గా వెళ్లకుండా లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న చేతి పంపులు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించి పనిచేయని వాటిని రిపేర్ చేయించాలని తెలిపారు. కొన్ని గ్రామాలలో మంచినీటి బావులు మోటార్ల ద్వారా ప్రజలు నీటిని సేకరిస్తారని నీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేసేందుకు బ్లీచింగ్ చల్లించేలా పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఇప్పటికే చాలా గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలు నిర్మించామని తెలిపారు. పైపులైన్ లీకేజీ సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈసమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్ డబ్ల్యూఎస్ బ్రహ్మ దేవ్, అసిస్టెంట్ ఇంజనీర్లు కిషోర్, నితిన్, పంచాయితీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు "మారాయిగూడెం" ముస్తాబు

**- మారాయిగూడెంలో సమ్మక్క సారలమ్మ జాతరకు వేళాయె**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:







దుమ్ముగూడెం మండలంలోని మినీ మేడారంగా పిలవబడుతున్న మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు దేవాలయం ముస్తాబవుతుంది ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు మారాయి గూడెంలో జాతరను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరను అతి వైభవంగా రెండు సంవత్సరాలకు ఒకసారి మారాయిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తుంటారు చత్తీస్గడ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో సమ్మక్క సారలమ్మ దేవాలయం జాతరకు ముస్తాబవుతుంది ఇటీవల జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు వివిధ పార్టీల నాయకులు విడుదల చేశారు మారాయిగూడెం సమీపంలో చత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రం నుండి అనేకమంది భక్తులు జాతరకు మారాయిగూడెం తరలిరానున్నారు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా గిరిజనుల ఇలవేల్పు దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరకు అనేకమంది భక్తులు మారాయిగూడెం తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటూ ఉంటారు అందుకు తగిన ఏర్పాట్లను ఆలయ కమిటీ ముమ్మరంగా జాతర పనులను చేస్తుంది.

## - జాతరలో నిర్వహించే కార్యక్రమాలు

ఫిబ్రవరి మూడవ తేదీన మండ మెలుగుటతో జాతర ప్రారంభమవుతుంది ఫిబ్రవరి 4న సారలమ్మ గుడికి వచ్చుట ఫిబ్రవరి 5వ తేదీన నిండు జాతర వనదేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు ఫిబ్రవరి 6వ తేదీన శంకు పండగ దేవుని దర్శనం ఫిబ్రవరి 7వ తేదీన తల్లి దేవత తిరిగి గుట్టకు వెళ్లే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

## - ఏర్పాట్లు ముమ్మరం

శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరకు మారాయిగూడెం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు అలాగే భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శానిటేషన్ క్లోరినేషన్ పనులను కూడా ముమ్మరంగా చేసేందుకు సన్నద్ధమవుతున్నారు జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న తరుణంలో ఏర్పాట్లలో ఆలయ కమిటీ నిమగ్నమైంది దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకంఅచ్చమ్మ నిర్వహించనున్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని



మారాయిగూడెం గ్రామం వద్ద ఫిబ్రవరి మూడో తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనులను భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం పరిశీలించారు మారాయి గూడెం గ్రామం సందర్శించి జాతర ఏర్పాట్లపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ గిరిజనఇల వేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం నుండి పదిలక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు ఈ నిధులతో జాతర ఏర్పాట్లను ముమ్మరపరచాలని ఆయన నిర్వాహకులకు తెలిపారు అలాగే జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు జాతర విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేనున్నానంటూ భరోసా కల్పించిన నేత కృష్ణారెడ్డి

### ఎమ్మెల్సీ బీఆర్ఎస్ నేత తాతా మధు

కారేపల్లి జనవరి 31 (ప్రభాత వార్త)



ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పించిన నేత కృష్ణారెడ్డి అని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు సూదన్ నేతలు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదేపాడు గ్రామంలో శనివారం దాచేపల్లి కృష్ణారెడ్డి సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేనున్నా అంటూ పెద్దదిక్కుగా వ్యవహరించే కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందడం విచారకరమన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణారెడ్డి మన మధ్యలో లేకపోవడం తీరని లోటన్నారు. అంతకుముందు దాచేపల్లి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో అలుపెరుగని ఉద్యమాలు కొనసాగించి ప్రజా నేతగా అందరి మన్ననలను పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సంతాప సభలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, వైరా నియోజకవర్గ నాయకుడు లకావత్ గిరిబాబు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, వివిధ పార్టీల నాయకులు నున్న నాగేశ్వరరావు, పి.సోమయ్య, బానోత్ దేవులా నాయక్, ముత్యాల వెంకట అప్పారావు, కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, అడ్డగోడ ఐలయ్య, దారావత్ మంగీలాల్, హనుమకొండ రమేష్ పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలి కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ

కారేపల్లి జనవరి 31 (ప్రభాతవార్త)



ఫోన్ టాపింగ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ పిలుపు మేరకు ఆదివారం నాడు మండల, నియోజకవర్గ, జిల్లా, పట్టణ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, మోటార్ బైక్ ర్యాలీలు, దిష్టిబొమ్మల దగ్ధం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల ఇన్చార్జులు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించి పార్టీ పిలుపుని అనుసరించి పై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ నుండి 10వ వార్డు సభ్యురాలుగా ఎన్నికైన సిద్దంశెట్టి హారికను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల వెంకట అప్పారావు, స్థానిక నాయకులు సిద్దంశెట్టి నాగయ్య, షేక్ ఖాజావలి, షేక్ పాషా, షేక్ సైజన్, కృష్ణ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బి ఆర్ స్ సిపిఎం

వైరా టౌన్ జనవరి 31 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు,సిపిఎం బలపర్చిన బిఆర్ఎస్ చైర్పర్సన్




అభ్యర్థి కట్టా స్వరూపరాణి ఐదవ వార్డులో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అన్నారు. అదేవిధంగా సిపిఎం బిఆర్ఎస్ కౌన్సిలర్ ను కూడా గెలిపించాలని చైర్పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి. ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు, బి ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు,మద్దేల రవి, వనమా విశ్వేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు,లాల్ మహమ్మద్, , నూకల వాసు, నూకల ప్రసాదు,అప్పం సురేష్, అదూరి ప్రేమ్ కుమార్, కారుకొండ బోసు, వేముల శివకుమార్ , గింజుపల్లి జనార్ధన్ ,సిపిఎం నాయకులు సుంకర సుధాకర్ , వల్లెపు రాము,తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### పురాతన శివాలయ భూముల సర్వే..

### దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత

### ఈవో వేణుగోపాలాచార్యులు

కారేపల్లి జనవరి 31 (ప్రభాతవార్త):

దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఎవరైనా దేవాదాయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోట మైసమ్మ తల్లి దేవస్థానం ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు అన్నారు. శనివారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ శివారు లింగం బంజర గ్రామంలో కొలువుతీరిన వందేళ్ల చరిత్ర ఉన్న పురాతన శివాలయం(శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం) కు చెందిన దేవాదాయ భూమి సర్వే నెంబర్ 362 లో 3.08 ఎకరాల భూమి హద్దులు నిర్ణయించేందుకు ..గ్రామస్తుల సమక్షంలో ఈవో వేణుగోపాలాచార్యులు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 362 సర్వే నెంబర్లో మొత్తంగా 11.33 ఎకరాలు విస్తీర్ణం ఉందని , దీనిలో 3.08 ఎకరాలు దేవాలయం కు సంబంధించిన దేవాదాయ భూమి పాత పహాని ప్రకారం ఉందన్నారు. దేవాలయం, దేవాలయ ప్రాంగణం వరకు ప్రస్తుతం 10 గుంటలు మాత్రమే ఉందని, మిగతా భూమిని సర్వే ద్వారా గుర్తించి హద్దులు నిర్ణయిస్తామని , దీనికి గ్రామస్తుల సహకారంతోపాటు హద్దుల్లో ఉన్న రైతుల సహకారం కావాలని ఆయన కోరారు. దీనికి సంబంధించి 362 సర్వే నెంబర్లో ఉన్న 11.33 ఎకరాలకు సంబంధించిన రైతులందరికీ సర్వే నిమిత్తం నోటీసులు అందజేయడంతో పాటు, గ్రామంలో టమకా వేసి సామరస్యంగా సర్వే చేపడతామని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా సర్వే అధికారుల సూచనల మేరకు హద్దులు నిర్ణయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్ కుమార్, జిపిఓ రాందాస్, గ్రామ పెద్దలు పొదిలి గిరి సురపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పురం అంజయ్య, రేళ్ళ సత్యనారాయణ, పురం గోవర్ధన్, బడుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, మల్లికార్జునరావు, పురం శంకర్ ,బొమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడి కార్యక్రమంలో సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి

అశ్వాపురం ప్రభాతవార్త జనవరి 31:



గొందిగూడెం గ్రామపంచాయతీలో భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దీక్షపూరిన స్వాముల ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి నాని భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## భద్రాద్రి దేవస్థానంలో వైభవోపేతంగా సహస్ర కలశ స్థాపన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి



వారి దేవస్థానంలో సహస్ర కలశ స్థాపన మహోత్సవం శనివారం వైభవోపేతంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జరిగే ఈ క్రతువుకు శుక్రవారం అర్చకస్వాములు అంకురార్పణ చేశారు. ఈ తరుణంలో శనివారం సహస్ర కలశస్థాపన, కలశ ఆవాహన, అగ్నిప్రతిష్ఠాపన, సాయంత్రం వాస్తు పూజ ఘనంగా జరిగాయి. అదేవిధంగా ఆదివారం కలశాభిషేకంలో భాగంగా 1000 కలశాలతో స్వామి వారికి అభిషేకం, పూర్ణాహుతి, మహా నివేదన నిర్వహించనున్నారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు రామచంద్రస్వామి వారి ఆరాధ్య దైవమైన రంగనాధుడి వార్షిక కళ్యాణం గుట్టపై గల శ్రీరామదాసు ధాన్య మందిరం వద్ద గల రంగనాథ స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా జరగనుంది.

### - ఘనంగా భక్తుల భద్ర గిరిప్రదక్షిణ

శనివారం రామచంద్ర స్వామి వారి జన్మ నక్షత్రమైన పునర్వసుని పురస్కరించుకొని అనేకమంది భక్తులు భద్ర గిరీషుడు కొలువై ఉన్న భద్రగిరి చుట్టూ గిరిప్రదక్షి ణ గావించారు. రామనామ స్మరణతో భద్రగిరి మారు మ్రోగింది. వీరికి దేవస్థాన అధికారులు తగిన ఏర్పాట్లు గావించారు.



## వికీపీడియా ద్వారా తెలుసుకుని మ్యూజియంని తిలకించాం

### - ఫ్రాన్స్ దేశానికి సంబంధించిన దంపతులు

భద్రాచలం ప్రభాతవార్త : వికీపీడియా వెబ్సైట్ ద్వారా భద్రాచలం ఐటిడిఏ



ప్రాంగణంలో గిరిజన మ్యూజియం ఉందని తెలుసుకొని మ్యూజియంను సందర్శించడం జరిగిందని ఫ్రాన్స్ దేశానికి సంబంధించిన దంపతులు ఫిలిప్ మరియు ఖ్యాతి ఫ్రాన్స్ అన్నారు. శనివారం వారు ట్రైబల్ మ్యూజియంను సందర్శించి గిరిజనులకు సంబంధించిన అన్ని కళాఖండాలను తిలకించి ప్రతి కళాఖండాల గురించి వివరాలు అడిగి తెలుసుకుని మంత్ర ముగ్ధులయ్యారు. ఆదివాసి గిరిజన తెగల జీవితాన్ని తెలుసుకోవడానికి గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసినందుకు గాను రాహుల్ ఐఏఎస్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

# రాజపురం గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**పాల్వంచ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామపంచాయతీ పరిధిలోని రాజపురం గ్రామంలో నెలకొన్న తక్కువ ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రాజపురం గ్రామంలో తక్కువ వోల్టేజ్ కారణంగా వాషింగ్ మిషన్లు, నీటి మోటార్లు సరిగా పనిచేయక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కిన్నెరసాని గ్రామపంచాయతీ సర్పంచ్ వజ్జ రామకృష్ణ వెంటనే స్పందించారు. ఈ సమస్యపై కరెంట్ శాఖ డీఈ, ఏఈ



అధికారులతో చర్చలు జరిపి, కోర్స చేపల చెరువు సమీపంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల రాజపురం గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడి, తక్కువ వోల్టేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమైంది. దీంతో గ్రామంలోని గృహోపకరణాలు, మోటార్లు సజావుగా పనిచేస్తుండటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ వజ్జ రామకృష్ణకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.




# సాయి ఎక్సలెంట్ పాఠశాలను డిజిటలైజేషన్ చేయడం అభినందనీయం

**- జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 31:**

మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో విద్యాబోధన డిజిటలైజేషన్ చేయటం అభినందనీయమని జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ అన్నారు. పాఠశాల డిజిటలైజేషన్ కి సంబంధించి బ్రోచర్ ను శనివారం ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం అభినందించదగిన విషయమని అన్నారు. అదే విధంగా గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. విద్యార్థులు విని నేర్చుకోవడం కాకుండా చూసి నేర్చుకుంటే ఎక్కువ జ్ఞాపకం ఉంటుందని మేధావులు, విద్యావంతులు, కార్పొరేట్ విద్యాసంస్థలు డిజిటలైజేషన్ క్లాసులు నిర్వహిస్తున్నాయని అన్నారు. అదే స్థాయిలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో డిజిటలైజేషన్ విద్యాబోధన నిర్వహించటం సంతోషకరమని అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సిఐ శ్రీలక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన



కృష్ణ ప్రసాద్, ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ నరసింహారావు, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రాధాన్యత పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో దళిత బంధు, మెప్మా, సోలార్ పవర్ ప్లాంట్స్, టూరిజం, భూసేకరణ, ఇందిరా మహిళా డైరీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అక్షయపాత్ర, ప్రభుత్వ కళాశాలల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టే పనులు వ్యక్తిగత శ్రద్ధతో త్వరితగతిన పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. దళిత బంధు యూనిట్ల పెండింగ్ విడుదల పూర్తి చేయాలన్నారు. డైవర్ట్ అయిన యూనిట్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలన్నారు. మధిర నియోజకవర్గంలో మెప్మా కార్యకలాపాలు చేపట్టాలన్నారు. క్రొత్తగా 200 పట్టణ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుకు, 2000 మంది క్రొత్త సభ్యులను చేర్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర లో శిక్షణా కేంద్రం ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. బల్క్ గా యూనిట్ల తయారీకి ఏజన్సీ తో టై అప్ చేయాలన్నారు. వీక్లి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, కల్లూరు మండలం చిన్న కోరుకోండి లలో ఏర్పాటుచేస్తున్న ఒక మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 లోపు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ పనులు వేగవంతం చేయాలన్నారు. జమలాపురం పర్యాటక అభివృద్ధి పనుల్లో చైన్ లింక్ ఫెన్సింగ్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, సెక్యూరిటీ క్యాబిన్, టికెట్ కౌంటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, అడ్వాంచర్ పార్క్ పనులు పూర్తి చేయాలన్నారు. బౌద్ధస్థూపం పనులు వేగవంతం చేయాలన్నారు. స్తూపం వద్ద పనులతోపాటు, పర్యాటకుల ఆకర్షణకు బాలసముద్రం చెరువులో బోటింగ్, బండ్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మెడిటేషన్ కేంద్రంతో బౌద్ధ స్థూపాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. గుర్రాలపాడు అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కమర్షియల్ కాంప్లెక్స్, హెల్త్ సబ్ సెంటర్, చెల్డ్రెన్స్ పార్క్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. హరిత హోటల్ నిర్మాణానికి స్థల గుర్తింపు చేయాలన్నారు. రాయపట్నం హై లెవల్ బ్రిడ్జ్, మధిర ఓఆర్ఆర్ లకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. వైరా డంపింగ్ యార్డ్ కు కావాల్సిన స్థల సేకరణ పూర్తి



చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా డెయిరీ ఏర్పాటుకు ఇంకనూ చేపట్టాల్సిన చర్యలను వేగం చేయాలన్నారు. పాల ధర ఎక్కువ వచ్చేలా హెరిటేజ్, మదర్, అమూల్ డెయిరీలను సంప్రదించాలన్నారు. మరో విడత గేదెల కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో క్యాటిల్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. బిఎంసియు ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తెలంగాణ మాడల్ స్కూళ్ల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. స్కూళ్ల నమూనా, ఖర్చు వివరాలతో ప్రణాళిక చేయాలన్నారు. 12 స్కూళ్ల అభివృద్ధి లో భాగంగా స్కూళ్లలో స్థలం లభ్యత, చేపట్టాల్సిన సౌకర్యాలపై నివేదిక సమర్పించాలన్నారు. అక్షయపాత్ర ద్వారా హైజనిక్ ఫుడ్ అందుతుందని కలెక్టర్ అన్నారు. సెంట్రలైజ్ కిచెన్ ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలన్నారు. మధిర డిగ్రీ కళాశాల, సిరిపురం ఐటిఐ , సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధిర జూనియర్ కళాశాల, బనిగండ్లపాడు జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. కళాశాల ల మరమ్మతులకు మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. వైరా, సత్తుపల్లి, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంజూరైన వీటిలో, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిగతా చోట పురోగతిలో ఉన్న పనుల్లో వేగం పెంచాలని, పూర్తయిన పనుల రికార్డులు నమోదుచేసి, బిల్లుల చెల్లింపుకు వెంట వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కెజిబివి స్కూళ్ల పెయింటింగ్ చేయాలన్నారు. ప్రాధాన్యత పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేస్తూ, రోజువారీ పనుల పురోగతిని సమీక్షి ంచాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఇఓ చైతన్య జైని, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, డిఆర్డీవో శ్రీరామ్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 3,4 తేదీల్లో నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఫిబ్రవరి 3,4 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి, మున్సిపల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మూడవ తేదీన వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలు ప్రకాశం స్టేడియంలో జరుగుతాయని, నాలుగో తేదీన అథ్లెటిక్స్, చెస్, క్యారం, ఫుట్బాల్ పోటీలు ప్రకాశం స్టేడియంలో, బ్యాడ్మింటన్ పోటీలు కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని ఇండోర్ బ్యాడ్మింటన్ హాల్లో జరుగుతాయని చెప్పారు.

# నేషనల్ రేస్ వాక్‌లో భద్రాద్రి పోలీస్‌కు గోల్డ్ మెడల్

**- హెడ్ కానిస్టేబుల్‌కు పలువురు ప్రశంసలు**

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త:**




కొత్తగూడెంకి చెందిన హెడ్ కానిస్టేబుల్ పి. వీరభద్రం నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2026 పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ లోనీ పటేల్ సింథటిక్ స్టేడియంలో జరిగిన 7వ జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో 5కిలోమీటర్ల రేస్ వాకింగ్లో ఈ ఘనత సాధించారు. ఓపెన్ క్యాటగిరీలో 50 ఏళ్లు పైబడినవారి ఏజ్ గ్రూప్‌కు నిర్వహించిన ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనగా వీరభద్రం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అరుదైన ఘనత సాధించారు. గతంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 5 కిలోమీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పథకాలు సాధించారు. వీరభద్రం జిల్లా పోలీస్ శాఖలో ఆర్.ఐ. సుధాకర్ ఆధ్వర్యంలో ఎం.టి వింగ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం విధులు నిర్వహిస్తున్నారు. సిఐ చెన్నూరి శ్రీనివాస్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీరభద్రంకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సిఐ సహాయ సహకారం, ప్రోత్సాహంతో రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. పథకాలు సాధించిన వీరభద్రంను పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో పాటు, పట్టణ ప్రముఖులు పలువురు అభినందనలు తెలిపారు.

# లాంగ్ జంప్‌లో ఉపాధ్యాయునికి గోల్డ్ మెడల్




**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని సింగవరం గ్రామపంచాయతీలో ఉన్న పెదపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కల్లూరి భద్రయ్య మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు రాజస్థాన్ లో జరుగుతున్న మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో కల్లూరి భద్రయ్య పాల్గొని తన ప్రతిభను చాటాడు గోల్డ్ మెడల్ సాధించిన ఉపాధ్యాయుడు భద్రయ్యను పలువురు ఉపాధ్యాయులు గిరిజన సంఘ నాయకులు అభినందించారు.

# జంతు సంరక్షణ వారోత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**- జంతు సంక్షేమంపై అవగాహన పెంచాల్సిన అవసరం: డాక్టర్ అశోక్**



ముదిగొండ ప్రభాతవార్త :
జంతు సంరక్షణ వారోత్సవాలలో భాగంగా ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పశువైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జంతు సంక్షేమం, సంరక్షణ ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన వాచరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వనంవారి కృష్ణాపురం పశువైద్య అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. జంతువుల పట్ల దయ, సంరక్షణ భావన చిన్న వయస్సు నుంచే అలవడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ పశువైద్యాధికారి అశోక్, ముదిగొండ విద్యాశాఖ అధికారి రమణయ్య, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

**- స్క్రూట్నీలో నామినేషన్లన్నీ గుర్తింపు**

**- ఒకటికంటే అదనంగా వేసిన నామినేషన్లు ఉపసంహరించుకోవాలి**

**- ఎన్నికల ప్రత్యేక అధికారి మధుసూదన్**



మధిర జనవరి 31 ప్రభాతవార్త :
ఈనెల 11న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి మధుసూదన్ తెలిపారు . శనివారం మున్సిపల్ కార్యాలయంలో మధిర తహాసిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసిఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నామినేషన్ల స్క్రూట్నీలో అభ్యర్థులు దాఖలు చేసిన 178 నామినేషన్లు సరిగానే ఉన్నట్లు వాటిని ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క అభ్యర్థి ఒకటి కంటే అదనంగా వేసిన నామినేషన్లను ఉపసంహరించుకోవాలని లేకుంటే సదరు అభ్యర్థి అన్ని నామినేషన్లను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల భాగంగా నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 3 తో ముగిస్తుందని ఆరోజు మధ్యాహ్నం 3 గంటలలోగా అభ్యర్థులు వారి బీఫాంలను అందజేయాలని లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున 49 వేల రూపాయల కంటే ఎక్కువ అమోంట్ ఉంటే సీజ్ చేయబడుతుందన్నారు. ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికలకు సంబంధించి 17 ప్రాంతాల్లో 22 వార్డుల్లో 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14 కేంద్రాలను సమస్యాత్మకత కేంద్రాలుగా గుర్తించాం అక్కడ పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ మొత్తంలోఐదు డివిజన్లో తొమ్మిది రూట్లు గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వివినియోగించుకోవాలనీ కోరారు..

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం: సీఐటీయు



**బోనకల్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు పోరాటాలు నిర్వహిస్తుందని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు కిలారి సురేష్, తెలంగాణ అంగన్వాడి టీచర్, హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల విజయలక్ష్మి ్మ అన్నారు. మండల పరిధిలోని కలకోట, బోనకల్ గ్రామాలలో శనివారం సర్కిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సర్కిల్ సమావేశాలను బండి జయం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాలలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. అంగనవాడి టీచర్స్ ను మూడవ తరగతి, హెల్పర్స్ ను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని కోరారు. క్రమబద్ధీకరణ జరిగే వరకు నెలకు 26 వేల రూపాయలు కనీస వేతనం రూ పదివేలు పెన్షన్ చెల్లించాలని కోరారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు గ్రాట్యూటీ కోసం సుప్రీంకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఏ రూపంలోనూ ఐసిడిఎస్ను ప్రైవేటీకరించకూడదని కోరారు. ఈ కేవైసీ పేరుతో లబ్ధిదారులను తొలగించకూడదన్నారు. డిజిటలైజేషన్, ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో అంగన్వాడీ టీచర్స్ ను హెల్పర్స్ను వేధించకూడదన్నారు. నెప్ 2020, వి బి జి రామ్ జి 2025 చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను నిర్వహించాలని కోరారు. వీటి నన్నింటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పండుతుందని ఆ కుట్రకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సమ్మెలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశాలలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోత్ నరేష్, పెద్ద బీరవల్లి ఉపసర్పంచ్ పెద్ద పోలు రామారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు చేబ్రోలు ఉషా, గండు శివ నాగేంద్ర, కళ్యాణపు రాణి, గుగులోతు ఉష, మర్సకుంట్ల మరియమ్మ, రామణ సునీత, కొనకొల్ల లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కళలను భావితరాలకు అందించడం గొప్ప యజ్ఞం

**- కళాకారులకు బహుమతులు అందజేసిన ప్రముఖులు**

మధిర జనవరి 31 ప్రభాతవార్త:
మారుతున్న సాంకేతికత గ్లోబలైజేషన్ పరిస్థితుల నేపథ్యంలో రంగస్థల కలలను కాపాడడం కోసం చేస్తున్న కృషి యజ్ఞం లాంటిదని పలువురు నాయకులు అభిప్రాపడ్డారు. మధుర పట్టణంలోని లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మాటూరు సీతారామ అంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రాష్ట్రాల స్థాయి సాంస్కృతిక, పౌరాణిక, ఏకపత్రాభినయ, సాంఘిక నాట కళా ప్రదర్శన పోటీలు కళాకారుల కళా ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నయి. శనివారం జరిగిన కళా ప్రదర్శన పోటీలలో పలువురు సీనియర్ రంగస్థలం కళాకారులు తమ నటన కౌసల్యాలను ప్రదర్శించి అబ్బురపరిచారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి శ్రీకృష్ణ ప్రసాద్ భరతు విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ప్రెస్




క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్. తదితరులు మాట్లాడుతూ కలలకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో అంతరించిపోతున్న కలలను భావితరాలకు అందించేందుకు కళాపరిషత్ ద్వారా జరుగుతున్న కృషి అభినందనీయమన్నారు. పరిషత్ చైర్మన్ గడ్డం సుబ్బారావును అభినందించారు కళాకారులకు బహుమతులను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శ్రీనివాసరావు శ్రీధర్ కృష్ణ ఫర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కు పాదం

**- రాత్రి-పగలు తేడా లేకుండా వరుస దాడులు**

**- అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న ముదిగొండ సీఐ మురళి**

ముదిగొండ ప్రభాతవార్త :




ముదిగొండ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. మండలంలోని పెద్ద మండవ, గంధసిరి, మున్నేరు వాగుల పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై ముదిగొండ పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నారు. గత ఐదు రోజుల వ్యవధిలోనే 15కి పైగా అక్రమ రవాణా ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు. ఈ చర్యలతో అక్రమ రవాణాదారుల గుండెల్లో గుబులు పుడుతుంది. ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష ్యంగా రాత్రి-పగలు అనే తేడా లేకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ముదిగొండ సీఐ మురళి తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షి ంచబోమని సీఐ



మురళి హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు అశోక్, కృష్ణ ప్రసాద్, ఏఎస్ఐలు సాంబశివరావు, శ్రీను తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# “ఏకపాత్రాభినయం” నటనకు ప్రశంసలు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



తుమ్మగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు నటనకు ఏకపాత్రాభినయానికి గాను పలువురు ప్రశంసించి ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందించారు మధిర పట్టణంలో జనవరి 29 30 31 తేదీలలో శ్రీ సీ తా రా మ ాం జ నే య ం కళాపరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సౌజన్యంతో నిర్వహించిన నాటిక యమధర్మరాజు ఏకపాత్రాభినయంలో కొమరం దామోదర్ రావు అద్భుత నటనను ప్రదర్శించారు అందుకుగాను పలువురు ప్రశంసలను ఆయన అందుకున్నారు ఈ సందర్భంగా కొండబాల కోటేశ్వరరావు స్థానిక సర్పంచ్ రామరాజు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు ఏకపాత్రాభినయం అద్భుతంగా ఉందని పలువురు దామోదర్ రావు ను అభినందించారు.

# ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ







**కొత్తగూడెం క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త:**

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి శనివారంతో పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్సై, ఒక ఏఆర్ఎస్సై ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 43 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్ ను, 41 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణ లు శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఏవీ స్కూల్లో సైన్స్ ఆర్ట్ ఎక్స్పో..

### - విద్యార్థుల ప్రతిభకు వేదిక

**పాల్వంచ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**





పాల్వంచ పట్టణ పరిధిలోని డీఏవీ పాఠశాలలో శనివారం సైన్స్, గణితం ఆర్ట్ ఎక్స్పో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ నైస్ షాజీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా జీ.శ్రీనివాస్ రావు, కేటీపీఎస్ ఏడీఎం (వైఎస్ఈ) హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, పాఠశాలలో ఏర్పాటు చేసిన సుమారు 150 స్టాళ్లలో విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన నమూనాలు అభినందనీయమని పేర్కొని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల జ్ఞాపకశక్తి, ప్రాజెక్ట్ పనుల నిర్వహణ నైపుణ్యం, పర్యావరణంపై అవగాహన పెంపొందించడంతో పాటు విజ్ఞానశాస్త్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ ఎక్స్పోను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నైస్ షాజీ మాట్లాడుతూ, నిరంతర బోధనతో పాటు ఇలాంటి ప్రాయోగిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ ఎక్స్పోలో ప్రత్యేకంగా ఆర్ట్ గ్యాలరీ ఆకర్షణగా నిలిచింది. ఆర్ట్ టీచర్ పి.సుశాంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మండల ఆర్ట్, వేస్ట్ మెటీరియల్, న్యూస్ పేపర్లతో మోల్డింగ్, మధుర మీనాక్షి , బతుకమ్మ, తిరుమల-తిరుపతి ప్రతిమలను రూపొందించారు. అలాగే 8వ తరగతి విద్యార్థి విన్ని నివేదిత రూపొందించిన పోస్టర్ పెయింటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి, కాలుష్యం ప్రభావాలు, సోలార్ సిస్టం, వాటర్ మేనేజ్మెంట్ సిస్టం, ఇన్ఫినిటీ వెల్ వంటి అనేక విజ్ఞాన నమూనాలను విద్యార్థులు స్టాళ్లలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మహిపాల్, సీహెచ్.మహీందర్, సీహెచ్.ఎన్.వీరబాబు, పి. లీనా, శైలజ, సమత, ఫాతిమ రాణి, గణితం ఉపాధ్యాయులు కేఎల్.శ్రీనివాస్, సీహెచ్. బాలాపూర్ణ కుమార్, యు. శ్రీనివాస్ డి.చంద్రకళ, ఎ.ఎస్.ఎస్.ఎన్.ప్రసాద్, రోజారమణి, అలాగే ఎస్.కె. రహిమా, ఎస్.కె.ఫర్వా చారి, సలీమ్, శ్యామ్ పాల్గొన్నారు.

## అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలి

### - జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన...



**కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటి ఏర్పాట్లు చేయవలసింధిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా సూచించారు. షీ బాక్స్ పోర్టల్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేయని, లేదా ఐసీసీ వివరాలు పోర్టల్ లో నమోదు చేయని సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థలు , వ్యాపార సంస్థలు , పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటినీ ఏర్పాట్లు చేసి పూర్తి వివరాలు షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు. అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యుల వివరాలు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం లో అందించాలని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మరియు విద్యా సంస్థల యాజమాన్యాలకు తెలియజేశారు. అధ్యక్షురాలు - సీనియర్ మహిళా ఉద్యోగి, కనీసం ఇద్దరు సభ్యులు - మహిళా హక్కులు / సామాజిక సేవలపై అవగాహన ఉన్న ఉద్యోగులు, బాహ్య సభ్యుడు - ఎన్జీఓ / మహిళా సమస్యలపై అనుభవం ఉన్న వ్యక్తి, కమిటీలో కనీసం 50 శాతం మహిళలు ఉండాలి.

## కార్పొరేషన్లో మొత్తం 796 నామినేషన్లు

### - 11 నామినేషన్లు తిరస్కరణ...

**కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం రాత్రి తో ముగిసింది. దీంతో అధికారులు శనివారం నామినేషన్ల పరిశీలన చేపట్టారు, అభ్యర్థులు, ప్రతిపాదితుల సమక్షంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు అన్ని నామినేషన్లను పరిశీలించారు. వివిధ కారణాల చేత సరైన పత్రాలు జతపరచని కారణంగా 11 నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిసింది. అయితే మొత్తం 60 డివిజన్లకు గాను 807 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వాటిలో 11 నామినేషన్లు తిరస్కరించగా వీటిలో కాంగ్రెస్



అయిదు, సిపిఐ 2, బిఆర్ఎస్ ఒకటి, స్వతంత్ర మూడు నామినేషన్లు ఉన్నాయి. తిరస్కరణ తర్వాత మొత్తం 796 నామినేషన్లు అర్హత సాధించాయి.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పాల్వంచ మండలంలో 2వ విడత సీఎం కప్-2025-26

### - మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**పాల్వంచ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**



పాల్వంచ మండలంలో నిర్వహిస్తున్న 2వ విడత సీఎం కప్-2025-26 మండల స్థాయి క్రీడా పోటీలు లక్ష్మీ మ్రదేవిపల్లి (ఎస్) గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా లక్ష్మి మ్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగ్గ నారాయణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, వాటిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని క్రీడాకారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.నారాయణ, మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీరామ్ మూర్తి, లక్ష్మీ మ్రదేవిపల్లి (ఎస్) గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా లక్ష్మి మ్ర, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, పీఈటీ/పిడబ్ల్యూడీ, వార్డు సభ్యులు, అధికారులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 7వ దశ నూతన ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్కు ట్రవక్స్-టీఆర్వీకేఎస్ జెన్కో శుభాకాంక్షలు

**పాల్వంచ టౌన్, జనవరి 31, ప్రభాతవార్త:**



కేటీపీఎస్ 7వ దశ నూతన ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్గా బాధ్యతలు చేపట్టిన జై. సూర్యనారాయణ ట్రవక్స్-టీఆర్వీకేఎస్ జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛం అందజేసి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో టీఆర్వీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచరాల రాంబాబు, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, ఎండీ. అమీన్, ఎస్కే. మల్సూర్, కే. బిక్షపతి, కే. రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే కేటీపీఎస్ 7వ దశ ప్రాంతీయ నాయకులు నారం దాసు వెంకటేశ్వర్లు, పద్మాకర్ రాజు, మార్గం వెంకటేశ్వర్లు, దుంపటి శ్రీను, సంజీవ్, ఎ. వెంకటేశ్వర్లు, నాగవర్ధన్ రెడ్డి, సురేష్, రాఘవ, భవాని రమేష్ మోహన్ హాజరయ్యారు. అకౌంట్స్ విభాగం నాయకులు వి.శ్రీధర్, ఎస్డీ. రషీదాబాను, కే.జ్యోతి, ఎస్.రాణి, ఎండీ. బాబా, అలాగే ఆర్టిజన్ నాయకులు లక్ష్మీ మ్రనారాయణ, జగదీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఉద్యోగవిరమణ పొందిన వారిలోడి. రామయ్య (ఎస్సై)ఏ. గోపి (ఏఆర్ఎస్సై)ఏస్కె. యాకుబ్ పాషా (ఏఆర్ఎస్సై) పి. శాంతారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్)జి. వెంకన్న (హోంగార్డ్ శిలిది )లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సుశీల్ సింగ్ , ఆర్ఐ శ్రీశైలం, నాగుల్ మీరా పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, ఏఆర్ఎస్ఐ లక్ష్మణరావుఖమ్మం జిల్లా హోం గార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, సభ్యులు సిహెచ్ నాగరాజు తదితలు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్ మీట్ తో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఐ యం ఏ చైర్మన్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు
- ముగిసిన స్మార్ట్ కిడ్జ స్పోర్ట్స్ మీట్

ఖమ్మం విద్యా విభాగం జనవరి 31, ప్రభాతవార్త :





స్పోర్ట్స్ మీట్ లతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్షీ మ్ నారాయణ, మాజీ ఐయంఎ ప్రెసిడెంట్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు అన్నారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంచుతున్నాయి అన్నారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో మరింత చురుకుదనం , ఏకాగ్రత, పోటీ తత్వం , క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ పాఠశాలలో విద్యార్థులను క్రీడలతో పాటు అన్ని రంగాలలో నిత్యం ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహించిన స్మార్ట్ కిడ్జ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు అన్ని రకాల క్రీడా పోటీలలో తమ సత్తా చాటి రాణించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి

- 6,7వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం అర్బన్, జనవరి31(ప్రభాతవార్త):** ఖమ్మం నియోజకవర్గంలో అన్ని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని, చెత్త చెదారం, నిల్వ నీరు ఉండకుండా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం నగరంలోని 6, 7 డివిజన్లలో కోటి యాభై లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నగర జనాభా ఐదు లక్షలతో శరవేగంగా విస్తరిస్తోందని, అందుకనుగుణంగా రహదారులు, త్రాగునీరు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులు పది కాలాలపాటు ఉపయోగపడేటట్టుగా చూడాలన్నారు. ప్రజలు సుఖశాంతులతోటి సంతోషంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం లేకుండా, నీరు నిల్వకుండా చూడాలని అన్నారు. విద్యా, వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఖమ్మం లో ఉన్నాయన్నారు. దేశంలో పేరున్న స్వామి నారాయణ విశ్వవిద్యాలయం మన దగ్గరనే ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కాలేజీ కూడా రేపు రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి తోటి ప్రారంభోత్సవం చేస్తారని, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతవరకు వీలు ఉంటే అంతవరకు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, డ్రైనేజీ, అండర్ డ్రైనేజ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రోడ్లు వెడల్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గోశాల కు రోడ్డు వెడల్పు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్టు మంత్రి అన్నారు. హైదరాబాద్ కంటే ఆసుపత్రులు, విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఖమ్మం లో నివసించాలని ఆంధ్ర వాళ్ళు కూడా ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ ప్రధాన సమస్యలని గుర్తించి అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు, యూజీడీ కింద రూ. 250 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొత్తగా విలీనమైన పంచాయతీల్లో రహదారులు, డ్రైన్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి అన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ పనులు పక్కాగా దీర్ఘకాలం ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. విద్య, వైద్యం మెరుగ్గా ఉండటంతో ఇతర జిల్లాల ప్రజలు కూడా ఖమ్మంలో స్థిరపడుతున్నారని అన్నారు. ఖమ్మాన్ని శుభ్రమైన పట్టణంగా, సౌకర్యాలున్న నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నడకకు సౌకర్యం భద్రతగా ఫుట్ పాత్‌లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వికలాంగులు, వృద్ధులు, చిన్న పిల్లలకు అనుకూలంగా రూపొందించాలి
- ఫుట్‌పాత్‌లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతంలో చేపట్టనున్న ఫుట్‌పాత్ పనులను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆరోగ్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ బీజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌళిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిరక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్18 ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

**- దేశ అణుశక్తి రంగంలో మరో కీలక ముందడుగు**

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి **31:**





దేశ అణుశక్తి రంగానికి కీలకమైన హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరులో ఆక్సిజన్18 ప్లాంట్ నిర్మాణానికి శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్, అణుశక్తి విభాగం సెక్రటరీ డాక్టర్ అజిత్ కుమార్ మొహంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి నోకియా అతిథిగా విచ్చేసిన అజిత్ కుమార్ మెహంతి కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ కుమార్ మొహంతి మాట్లాడుతూ మణుగూరు హెవీ వాటర్ బోర్డు కు ఉత్పత్తి చేయడానికి ఆక్సిజన్ 18 ను ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. అటామిక్ ఎనర్జీ విభాగంలో ప్రధానంగా భారీ నీటి ఉత్పత్తిలో సామర్థం కలిగి ఉందన్నారు. ఇది భారీ నీటి రియాక్టర్ల పీడనను తద్వారా ఇండియన్ న్యూక్లియర్ పవర్ ప్రోగ్రామ్ యొక్క మొదటి దశలో మద్దతు ఇస్తుందని, హెచ్ డబ్ల్యు పి దాని కార్యకలాపాలను ఆక్సిజన్ 18 ఉత్పత్తి విభాగాలను ఆరోగ్య సంరక్షణ దృష్టికి సమృద్ధిగా వాడవచ్చని క్యాన్సర్ కణాలు, మణికట్టులను ఉనికిని నిర్ధారించడానికి పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ (పెంపుడు జంతువుల) స్కానింగ్ కోసం ఓ 18 ఆక్సిజన్ సుసంపన్నమైన నీరు అవసరమని, నీరు కూడా తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో జీవక్రియ అధ్యయనాల్లో కూడా ఉపయోగించబడుతుందన్నారు. శాస్త్రీయ మరియు పారిశ్రామిక పురోగతి కోసం ఒక ముఖ్యమైన మైలురాయిలో, ఆక్సిజన్ 18 సుసంపన్నమైన నీటి ఉత్పత్తిలో భారతదేశం సామర్థం సాధించింది. హెవీ వాటర్ బోర్డ్ మణుగూరు భారతదేశం యొక్క మొట్టమొదటి ఆక్సిజన్ 18 (ఓ18) ను మెరుగుపర్చిన నీటిని మెరుగుపర్చడానికి టెక్నాలజీ అభివృద్ధి చేసినదని, ఈ ఆక్సిజన్ అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా ఉంటుందని మరియు యూఎస్ఏ లో పరీక్షా ప్రయోగశాల ద్వారా కూడా సరిపోలుతుందని, రేడియో ఫార్మాస్యూటికల్ కమిటీ నుండి ధృవీకరణను పొందిన తరువాత, ఉత్పత్తి వైద్య సెక్లోట్రాన్లో దాని సామీప్యాన్ని నిర్ధారించడానికి రేడియేషన్ మెడిసిన్ సెంటర్ ద్వారా పరీక్షించబడిందని అన్నారు. ఆక్సిజన్ ఉత్పత్తి రేడియేషన్ మెడిసిన్ సెంటర్ ద్వారా అంగీకరించబడిందని స్కాన్ సౌకర్యాలు మరియు ఆక్సిజన్ 18 యొక్క వినియోగం ప్రపంచవ్యాప్తంగా కనిపించే పెరుగుదలతో, హెవీ వాటర్ బోర్డ్ మణుగూరు నీటి బోర్డు ఉత్పత్తి చేసిన ఆక్సిజన్ 18 భారతదేశ వైద్య అవసరానికి కొంత ఉపశమనం ఇస్తుందని, అణు వైద్య రంగం, పరిశోధనలలో ఆక్సిజన్-18కు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. దేశంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్లాంట్ నిర్మాణం జరగడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో అణు వైద్యం, పేట్ స్కానింగ్ వంటి రంగాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు దేశవ్యాప్తంగా విశ్వసనీయతను సాధించిందని, అనేక సాంకేతిక విజయాలను నమోదు చేసుకున్న ఘనత ఈ ప్లాంట్‌కు ఉందని ఆయన గుర్తు చేశారు. ఆ అనుభవం, నైపుణ్యంతోనే ఆక్సిజన్-18 ప్లాంట్ నిర్మాణాన్ని కూడా విజయవంతంగా పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ దేశ అణుశక్తి రంగంలో మరింత కీలక పాత్ర పోషించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ సి ఎస్ చైర్మెన్ అజిత్ కుమార్ మోహంతి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ హెవీ వాటర్ బోర్డు ఎస్.సత్య కుమార్, జనరల్ మేనేజర్ గంటసాల, జనరల్ మేనేజర్ ఈ ఎస్ ఎస్ ఏ రమాకాంత్ సాహు, సీనియర్ జి యం గైదాని, డి జి ఏం శర్మ, ఐ ఆర్ ఓ కృష్ణ కాంత్, సి, ఏ, ఓ వేణు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, భారజల యూనియన్ ప్రతినిధులు గడ్డం రమేష్, కూరపాటి శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రాజు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 3 నుంచి సిఎం కప్ క్రీడల ప్రారంభం

పినపాక, ప్రభాతవార్త, జనవరి **31:**

మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం, పినపాక, జానంపేట క్లస్టర్లలో నిర్వహించిన సిఎం కప్ అండర్18, అండర్ 25 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన క్రీడాకారులకు పిబ్రవరి 03 న ఏ జీ ఎచ్ ఎస్ ఏల్చిరెడ్డిపల్లి పాఠశాల లో మండల స్థాయి సిఎం కప్ క్రీడలు నిర్వహించనున్నారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయల్సి ఉంటుందని సీఎం కప్ క్రీడల మండల చైర్మన్, ఎంపిడివో సంకిర్త్ క్రీడల కన్వీనర్, కొమరం. నాగయ్య పినపాక మండల విద్యాశాఖ అధికారి, మెంబర్స్, మండల తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ, సి ఐ వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు పి డి లు వీరన్న, రాములమ్మ, వరలక్ష్మి మ్మ, విజయ తెలపారు.

# మృతురాలు కుటుంబానికి అండగాకోటగిరి సందీప్

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి **31:**




అశ్వాపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన ఈసంపల్లి ఈరమ్మ కుటుంబాన్ని ఆంజనేయ టుబాకో కిరాణా జనరల్ మర్చంట్ నిర్వాహకులు కోటగిరి సందీప్, అండ్ బ్రదర్స్ పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఈరమ్మ చనిపోయిన విషయం తెలిసి, శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మలకు 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బచ్చు స్వరాజు రావు, రేపాక సత్యనారాయణ, ఉల్లి రాజేష్, వీరభద్రరావు, చార్లగుండ సురేష్, ఎస్సీ కాలనీవాసులు గద్దల రామకృష్ణ, కుటుంబ సభ్యులు ఈసంపల్లి చిన్న రాములు, పెంటయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ముమ్మరంగా నక్ష సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి **31:**

మణుగూరు మున్సిపాలిటీలో భారత ప్రభుత్వ భూ వనరులు శాఖ ఆధ్వర్యంలో ఆస్తి యాజమాన్యాన్ని నిర్ధారించడానికి నక్ష సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో పరిధిలో భూ రికార్డును డిజిటలేషన్ చేసేందుకు ఖచ్చితమైన సర్వేను రెవెన్యూ, ల్యాండ్ సర్వే, మున్సిపల్ అధికారులు ఈ సర్వే కొనసాగిస్తున్నారు. సర్వే పూర్తి అనంతరం ఆస్తి యాజమాన్యానికి పూర్తి రక్షణ కల్పిస్తుందని, ఈ సర్వే మణుగూరు మున్సిపాలిటీలో 15 రోజులుగా కొనసాగుతుందని, జిల్లాలో మణుగూరు మున్సిపాలిటీని పైలట్ ప్రాజెక్టు గా తీసుకుని ఈ సర్వే



నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ శనివారం తెలిపారు.

# సుఖ వ్యాధులపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి **31 :**

మణుగూరు మండలంలోని తోగ్గూడం మినీ మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరలో ది గాడ్ థెరిసా మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో వరుస గా మూడు రోజుల పాటు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి, నాగభూషణం, సుజాత, నాగేంద్ర, ఉష, మేరీ, ప్రభావతి, కుమారి, వెంకటరాజు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.



# ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను పొందండి

**- ఎడిఎ తాతారావు**

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి **31:**

ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వగలుగుతామని ఏ డి ఏ తాతారావు తెలిపారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ అసిస్టెంట్ రిజిస్టర్ డి రాజు, ఏ డి ఏ తాతారావు ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకున్న రైతులకు యూరియాను అందించారు. ఇకనుండి యూరియాను యాప్ లో బుక్ చేసుకుని సంబంధిత డీలర్ దగ్గరికి వెళ్తే బుకింగ్ నెంబర్ ఆధారంగా యూరియా బస్తాలు ఇవ్వడం జరుగుతది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో వెంకటేశ్వర్లు సిబ్బంది బుర్రి సురేష్, పవన్ రైతులు కమటం రాములు, సురకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము ధూళి లేవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి **31 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2లో రోజు వారిగా పెరుగుతున్న ఎండ తీవ్రతతో పాటు క్వారీలో దుమ్ము ధూళి మరింత పెరుగుతున్నందున సరిపడ నీటి స్ప్రే ట్యాంకర్ లు ఏర్పాటు చేసి దుమ్ము ధూళి నివారణ పై తగు చర్యలు చేపట్టాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 షిఫ్ట్ కార్మికులను కలిశారు. అక్కడ పని చేసే కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాత్రి సమయాల్లో క్యాంటీన్ నందు అధిక రోజులు టీ సరఫరా జరుగుతుందని కాఫీ కి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పంప్ సెక్షన్, పవర్ సెక్షన్ కార్మికుల కోసం



ప్రత్యేక మల మూత్ర విసర్జన కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల వందకు పైగా ఉన్న ఆయా సెక్షన్ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు అసౌకర్యానికి గురి కావలసి వస్తుందన్నారు. ఏరియా అధికారులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, కమటం పరమేష్, దాసరి కృష్ణ, రాజా శేఖర్, పి కె నాగరాజు , రాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్‌లోనే యూరియాను కొనుగోలు చేయాలి

**ఇల్లందు, జనవరి 31, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా యాప్ లోనే యూరియాను కొనుగోలు చేయాలని డిఏఓ వి బాబురావు సూచించారు. శనివారం ఇల్లందు పట్టణంలోని మన గ్రోమోర్ ఎరువుల గోడౌన్లతో పాటు పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో నైనా ఎరువులను కొనుగోలు చేయాలంటే యాప్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సెల్ ఫోన్ లలో యాప్ ను డౌన్లోడ్ చేసుకొని రైతులు యూరియాను బుక్ చేసుకోవచ్చని, కేవలం 24 గంటల్లోపు యూరియాను తీసుకువెళ్లాలని లేనియెడల బుకింగ్ ఐడి పోతుందని తెలిపారు. రైతులు ఎవరి సెల్ ఫోన్ ద్వారానైనా యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. రైతులకు యాప్ అవగాహన కలిగేంతవరకు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ప్రతి షాపులో వాలంటీర్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ యూరియా కోసం ఈ యాప్ ను తీసుకురావడం జరిగిందన్నారు. యూరియా కట్టలు అందుబాటులో ఉన్నప్పుడే యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకొని వెంటనే



తీసుకు వెళ్ళవచ్చని కోరారు. రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం ఆలస్యం జరగకుండా ఉండేందుకే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ ఉన్నతాధికారులు ఈ యాప్ ను వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్రంలోని 10 జిల్లాలలో ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈరోజు నుండి జిల్లా వ్యాప్తంగా ఈ యాప్ అందుబాటులో ఉంటుందని, రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంఏఓ పి సతీష్, ఏఈఓ సుమన్, సిబ్బంది, ఎరువుల దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి

**ఇల్లందు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ లక్ష ్యంగా సింగరేణి సంస్థ చర్యలు తీసుకుంటుందని ఏరియా జిఎం కృష్ణయ్య అన్నారు. శనివారం ఏరియా వై సి ఓ ఏ క్లబ్ లో డి.జి.యం ఐ.ఇ.డి. ప్రభాకర్ రావు ఆ అద్వర్యం లో భారతీయ పారిశ్రామిక ఇంజినీర్ల సంస్థ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో సంస్థ 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య హాజరుకానున్నారు. ఈ సందర్బంగా జి.యం మాట్లాడుతూ, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ ఇంజినీరింగ్‌లో పారిశ్రామిక ఇంజినీర్ పాత్ర కీలకమైనది. వీరు తయారీ ప్రక్రియలలో వ్యర్థాలను తగ్గించడం, ఇంధన వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం, పర్యావరణ అనుకూల పదార్థాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ ప్రభావం తగ్గించడానికి, నిలకడైన ఉత్పత్తి వ్యవస్థలను రూపొందించడానికి మరియు అమలు చేయడానికి కృషి చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో "సస్టైనబిలిటీ గ్రీన్ ఇంజినీరింగ్ – పారిశ్రామిక ఇంజినీర్ పాత్ర" అనే అంశంపై చర్చ జరగనుంది. విశిష్ట అతిథిగా ఎస్‌టిపిపి మెథనాల్ పైలట్ ప్లాంట్ ప్రాజెక్ట్ సైంటిస్ట్ డా. బిటాన్ రే అసిస్టెంట్ కాంసేర్వేటర్ అఫ్ ఫారెస్ట్స్ కరుణాకర చారి పాల్గొన్నారు. అనతరం వారు మాట్లాడుతూ ,వ్యర్థాల తగ్గింపు, పారిశ్రామిక ప్రక్రియలలో లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ పద్ధతులను ఉపయోగించి



వ్యర్థాలను తగ్గించడం, వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం, ఇంధన సామర్థ్యం: గ్రీన్ ఇంజనీరింగ్ సూత్రాలను పాటించడం ద్వారా, తక్కువ శక్తిని వినియోగించేలా యంత్రాలను, ప్రక్రియలను డిజైన్ చేయడం, పర్యావరణ అనుకూల డిజైన్: ఉత్పత్తుల తయారీలో పునరుత్పాదక పదార్థాలను వాడటం, రీసైక్లింగ్ ప్రక్రియలను మెరుగుపరచడం, నెట్‌జీరో లక్ష్యాలు: గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడానికి, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించేలా ప్రణాళికలు రూపొందించడం, నిరంతర మెరుగుదల: పర్యావరణ నిబంధనలను పాటిస్తూ, పర్యావరణ వ్యవస్థను దెబ్బతీయకుండా భవిష్యత్తు తరాల కోసం వనరులను పొదుపు చేయడం అధికారులతో పరస్పర చర్చ, ప్రెజెంటేషన్, ముఖ్య అతిథి ప్రసంగం, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ అధ్యక్ష వ్యాఖ్యలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఇంజినీర్లు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 1న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు

**– పినపాక ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31:**

ఈ నెల 1న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి, నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. అయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిట్ నోటీసుల పేరుతో కెసిఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారనేది మరిచిపోవద్దని అన్నారు. మొన్న హరీష్ రావుకి, ఆ తర్వాత కేటీఆర్ కి, నేడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని జిల్లా పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, ఆ



చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని, అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని, ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ నెల 1న ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం, నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం, నిరసన ర్యాలీలకు జిల్లా పార్టీ పక్షాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, టీబీజీకే ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా అయన కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రాచలం భద్రాచలంలో పూర్వ విద్యార్థుల (197275 బ్యాచ్) ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి గ హాజరు అయ్యి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం చేపట్టేటువంటి పనుల గురించి ఇప్పుడున్న పరిస్థితుల గురించి ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అన్ని వసతుల గురించి మాట్లాడారు. పూర్వ విద్యార్థులు చదివి 50 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్



కళాశాలకు ఉపయోగపడే రూ.40,000 విలువగల వాటర్ మోటర్ మరియు స్పీకర్స్ అండ్ మైక్ సిస్టం ను వితరణ చేయడం జరిగిందనీ ప్రిన్సిపల్ 1972 75 బ్యాచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషంగా పాల్గొన్నారు..

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# నామినేషన్ల పరిశీలన పూర్తి..

**- ఒక అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణ**

**ఇల్లందు, జనవరి 31, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల పరిశీలన శనివారం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీలోని మొత్తం 24 వార్డులకు గాను అభ్యర్థుల నుండి భారీగా 319నామినేషన్లు దాఖలయ్యాయి. క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులుఎన్నికల రిటర్నింగ్ అధికారులు శనివారం ఉదయం నుండి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియలో భాగంగా సాంకేతిక కారణాల దృష్ట్యా ఒక నామినేషన్ తిరస్కరణకు గురైంది. సదరు అభ్యర్థి తన నామినేషన్ పత్రంపై సంతకం చేయకపోవడమే దీనికి ప్రధాన కారణమని అధికారులు వెల్లడించారు. మిగిలిన 318 నామినేషన్లు సక్రమంగాఉన్నట్లు ధృవీకరించారు.

**- అభ్యర్థికి ఊరట**

19వ వార్డుకు చెందిన అభ్యర్థి స్వప్న దాఖలు చేసిన రెండు నామినేషన్లలో ఒకటి తిరస్కరణకు గురైనప్పటికీ, ఆమెకు ఊరట లభించింది. సంతకం లేని కారణంగా ఒక సెట్ నామినేషన్ చెల్లకుండా పోగా, ఆమె దాఖలు చేసిన మరో సెట్ నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉండటంతో అధికారులు దానిని ఆమోదించారు. దీనితో ఆమె ఎన్నికల బరిలో నిలిచే అవకాశం దక్కింది. మొత్తంగా 318 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లుతేలడంతో, తదుపరి ఉపసంహరణ ప్రక్రియపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పదవి విరమణ జిఎంలకు ఘన సమానం

**ఇల్లందు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త :**



ఉద్యోగవిరమణ పొందుతున్న జియం లకు సన్మానం చేశారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో డి.జి.యం(ఇ యం.) గా పనిచేస్తూ ఈ నెలలో పదవి విరమణ చేయనున్న చొప్పా శివశంకర్ నీ శనివారం ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. వి.కృష్ణయ్య ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, కోయగూడెం పి. ఓ. గోవిందా రావు, జెకె. ఓసీ పి. ఓ. జాకీర్ హుస్సేన్, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్ డీజియం (సివిల్) రవికుమార్, డి.జి.యం (యఫ్ ఏ) నగలక్షి ్మ, జే.కే.మేనేజర్, పి.పుర్ణచందర్, అధికారులు పాల్గొనారు.

## ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో సరిపడ నిధులు కేటాయించాలి

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*
ఐసిడిఎస్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లకు కేంద్ర బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని, టీచర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల



అర్జున్ కోరారు. శనివారం బాలరాజుగూడెం మండలపల్లిలో అంగన్‌వాడీ టీచర్ల సమావేశం తిరుపతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గ్రామాల్లో గర్భిణీలు బాలింతలు పసిపిల్లలకు ఆరోగ్య సేవలు అందించడంతోపాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో వారి భాగ్యస్వామ్యం ఉంటుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు అంగన్‌వాడీలను తమ సమస్యలపై గొంతెత్తకుండా ఉండేందుకు అన్ని రకాల చట్టాలు బిజెపి ప్రభుత్వం చేసిందని అన్నారు. పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని, నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, భద్రమ్మ, చిట్టెమ్మ, ధనలక్షి ్మ, కళావతి పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలంలో వ్యాపార సముదాయాలకు ఏర్పాట్లు

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేట మర్రి భక్తాంజనేయ స్వామి గుడి పక్కన గల గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో వ్యాపార సముదాయాలకు అవకాశం కల్పించాలని ఇటీవల జరిగిన దమ్మపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం పొందిన తదనంతరం శనివారం ఉదయం నుండి జెసిబితో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యులు



మాట్లాడుతూ ఇట్టి పంచాయతీకి చెందిన స్థలంలో ఇంజనీర్ ప్లాన్ ప్రకారం నిర్దేశిత స్థలము కేటాయించి వ్యాపారస్తులు కట్టుకునే విధంగా అద్దెకు ఇస్తామని, కావాల్సి న వాళ్లకు పంచాయతీ వారు నియమ నిబంధనలతో కూడిన అగ్రిమెంట్ ద్వారా ఇస్తాము అన్నారు. తద్వారా పంచాయతీకి నిధులు సమకూర్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని తెలియజేశారు. అద్దెకి స్థలము కావలసిన వారు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష ్మణ్ గౌడ్, దాస రోజు సరిత రామారావు, గ్రామస్తులు మాడా లక్ష్మీ ్మనారాయణ, గట్ల సర్వేశ్వరరావు, పెరుమళ్ళ కృష్ణ, సుంకిపాక ధర్మ, గొల్లపల్లి రామ కోటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త*
ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తల్లాడలో శనివారం పఠాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) తల్లాడ




ఏరియా కమిటి సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మికులను కట్టుబానిసలను చేయడం కోసం మోడి ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు. ఈ చట్టాలను అమలుచేయకుండా అసెంబ్లిలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొనాలని వారు కోరారు. సమ్మె విజయవంతం కోసం కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. శ్రీనివాసరావు, షేక్ లాల్‌మియా, సిహెచ్. రాఘవ, జి. నాగేశ్వరరావు, కిషోర్, టి. శ్రీను, కె. నర్సి రావు, జి. రామారావు, ఉపేందర్, షేక్ బడేమియా, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వెంకట గిరి రోడ్డులో డోజర్‌తో చెత్త తొలగింపు

*తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త*
మండల పరిధిలోని బిల్లుపాడు నుంచి కొత్త వెంకటగిరి వెళ్ళే రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు డోజర్‌తో రోడ్లను శుభ్రం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డుకు రెండు వైపులా చెత్తా చెదారంతో పాటు ముళ్ళ కంచెతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా ఎన్నికల ముందు రోడ్డును రెండు ప్రక్కల శుభ్రం చేయిస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో శనివారం డోజర్‌తో శుభ్రం చేయించడంతో పాటు వీధి దీపాలు కొత్తవి అమర్చడంతో కొత్త వెంకటగిరి గ్రామం శుభ్రతలో ఆదర్శంగా నిలిచింది. మిగిలిన రోడ్లను కూడా త్వరలో డోజర్ ద్వారా చెత్తా చెదారం తొలగించి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రాక్ష రామకృష్ణాచారి, పంచాయితీ కార్యదర్శి షేక్ మీరా పాల్గొన్నారు.



## డిసిసిబి మేనేజర్ పదవీ విరమణలో పాల్గొన్న పైడి

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:*
దమ్మపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ పదవీ విరమణ కార్యక్రమంలో శనివారం మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నాగభూషణం వివిధ హుతిదాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న క్రమంలో స్థానిక బ్యాంక్ నందు ఆయనను పైడి వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, పసుమర్తి రామభద్రం, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మల్లవరంలో ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

*తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త*
మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ కటికి



కిరణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో దోహదపడుతుందని రైతులు తమ పశువులను వైద్య శిబిరానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు అందించాలని కోరారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయితీలో రైతు మిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పశువులకు రక్త పరీక్షలు, దూడలకు నట్టల మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అద్దంకి యశోద, డాక్టర్ రుబేనా, జేఈఓలు నాగరాజు, వరలక్ష్మి, గోపాలమిత్రలు డి. తిరుపతిరావు, ఆర్. లక్ష్మణరావు, డి. వెంకటేశ్వర్లు, జి. రమేష్, సూపర్‌వైజర్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ స్థలంలో వ్యాపార సముదాయాలకు శ్రీకారం

*దమ్మపేట రూరల్ జనవరి 31 ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి ప్రక్కన గల పాత సంత స్థలంలో వ్యాపార సముదాయాలను నిర్మించడానికి పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ ఇట్టి స్థలంలో వ్యాపార సముదాయాలకు ప్లానింగ్ వేసి పంచాయతీ నిబంధనలతో సొంతంగా షాపులు నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీని ద్వారా పంచాయితీ ఆదాయం పెరుగుతుందని వారు తెలిపారు. షాపులపై వచ్చిన సొమ్మును గ్రామ అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామన్నారు. షాప్ కి స్థలం కావలసినవారు పంచాయితీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష ్మణ్, గ్రామస్తులు మాడ లక్ష్మీ ్మనారాయణ, రామారావు, గట్ల సర్వేశ్వరరావు, గట్ల నాగరాజు, పెరుమాళ్ళ కృష్ణ, పసుమర్తి పుల్లారావు, సుంకిపాక ధర్మ, గొల్లపల్లి రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## కోతుల సమస్య ను అధిగమించేలా ప్రణాళిక

**నాలుగు గ్రామపంచాయతీల ఉమ్మడి ప్రణాళిక**

**నలుగురు సర్పంచులు పాల్గొన్న ఉమ్మడి సమావేశం**

*కారేపల్లి జనవరి 31 ప్రభాతవార్త*

ఇటీవల కాలంలో కోతుల బెడద తీవ్రతరం కావడంతో ఎలాగైనా వాటిని గ్రామాల నుండి అడవుల్లోకి పంపాలని సంకల్పంతో నూతనంగా గెలిచిన సర్పంచులు భాగ్యనగర్ తండా గ్రామంలో ప్రత్యేక సమావేశాన్ని శనివారం భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరోలాల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి. పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలతగుట్టకిందిగుంపు సర్పంచ్ రాఘవులు ఉసిరికాయలపల్లి సర్పంచ్



వరలక్ష్మి ్మ లు హాజరయ్యారు. ప్రధానంగాగ్రామాలలో విపరీతంగా ఉన్న కోతుల వలన అన్నివర్గాల ప్రజలకు, రైతులకు, వ్యాపారస్తులకు, స్కూల్ పిల్లలకు, వృద్ధులకు,అవి హాని కలిగిస్తున్నాయి అని వాటి ని గ్రామాల నుండి అడవులకు తరిమె విదంగా ఒక పక్కఉమ్మడి ప్రణాళిక రూపొం దించారు. దానికి అనుగుణంగా చుట్టూ ఉన్న గ్రామ పంచాయితీల సర్పంచ్ లతో కలిసి, పనిచేయనున్నట్టు, తీర్మానించారు., గ్రామాలలో ప్రజలు తమ ఖాళీ ప్రదేశాలలో ఉన్న పిచ్చి మూళ్ళ పొదలను తొలగించుకోవాలని అవి వాటికీ స్థావరాలుగా, ఉన్నాయని ప్రజలు ఈ నిర్ణయాల్లో పంచాయితీ పాలకవర్గాలకు సహకరించాలని కోరారు.ఈ సమావేశం లో భాగ్యనగర్ ఉప సర్పంచ్, జి. భిక్కులాల్, వార్డ్ సభ్యులు,వి.గాంధీ, పంచాయితీ కార్యదర్శులు, అనిల్ కుమార్, రవికుమార్, నారాయణ రావు, కాంగ్రెస్ నాయకులు భీముడు, రాజు, షబ్బీర్, నగేష్, రాంబాబు, గోల్య పాల్గొన్నారు

## ఆదర్శ కమ్యూనిస్టు అచ్చన లాలయ్య

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.**

*కొనిజర్ల జనవరి 31 ప్రభాత వార్త :*

సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి అచ్చ న లాలయ్య జీవితాంతం నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు శనివారం పెద్దమునగల గ్రామంలో తలారి కృష్ణ అధ్యక్షతన జరిగిన అమరజీవి లాలయ్య గారి ఐదవ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడుతూ కొనిజర్ల మండలంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టుని ప్రజా పోరాటంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెనకడుగు వేయని ధైర్యశాలి అని కొనియాడారు జనవరి 18న ఖమ్మంలో జరిగిన సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ కమ్యూనిస్టులు లేరని చెప్పుకునే వాళ్లకు సమాధానంగా నిలిచిందని అన్నారు ఆ ఉత్సవాల స్ఫూర్తితో భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ లాలయ్య గారితో సుదీర్ఘకాలం కలసి పని చేసిన పనిచేసిన సంబంధం ఉన్నదని రైతు సంఘములో జిల్లా నాయకులుగా రైతుల సమస్యల కోసం పోరాటం చేసామని గుర్తు చేశారు వారి ఆశయాలను సాధించటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు తాటి వెంకటేశ్వర్లు ఏపూరి లతా దేవి పోర్టు కళావతి మండల కార్యదర్శి గడల భాస్కరరావు జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్ మనీగా కోటేశ్వరరావు పెద్ద మునగాల ఉప సర్పంచ్ సుంకర రాధాకృష్ణ పిట్టల రాంబాబు తలారి పాపయ్య తుప్పతీ ముత్తయ్య అర్చనన శ్రీను ఏపూరి భాస్కరరావు దాసరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు



## వాటర్ ట్యాంక్ నిర్మాణం వెనక్కి జరపాలని టిడిపి నాయకులు డిమాండ్

*వైరా టౌన్ జనవరి 31 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ 6వ వార్డు పాత కూరగాయల మార్కెట్, లీలా సుందరయ్య నగర్ లో అమృత ప్రాజెక్ట్ వాటర్ ట్యాంకి 16 కోట్ల నిధులతో మూడు ట్యాంకులు నిర్మించాల్సి ఉన్నది, వైరా బస్టాండ్ నుంచి ఎండిఓ ఆఫీస్ దాకా 40 అడుగులు రోడ్డు తీయాలని,ఆ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు, నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంకు రోడ్డు మీదకి వస్తుందని దాన్ని మూడు అడుగులు వెనక్కి జరపాలని భవిష్యత్తులో 40



అడుగుల రోడ్డు తీస్తున్నారు కాబట్టి ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ముందు చూపుతో ఆ ట్యాంక్ ని మూడు అడుగులు వెనుకకు జరపాలని ట్యాంక్ నిర్మాణంలో మున్సిపాలిటీ అధికారులు పునర్ ఆలోచనచేయాలని అధికారులకి సూచిస్తూ భవిష్యత్తులో 100 సంవత్సరాలకి సరిపోను ట్యాంక్ నిర్మించాలని. వైరా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి వినతి పత్రం ఇచ్చారు, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ అమృత ప్రాజెక్టు వైరాకు వచ్చినందుకు సంతోషిస్తూ భవిష్యత్తులో ఈ రోడ్డు నలభై అడుగులు చేయాలని. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటూ నారు. వైరా తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వరరావు, మాజీ ఇన్చార్జి చెరుకూరు చలపతి మందడపు, మసూద్ రావు, మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, చావా కాంతారావు, మద్దినేని రామారావు, కందిమల్ల శ్రీనివాసరావు, కొండపల్లి నారాయణ, తూనాటి సత్యం, డి వెంకటేశ్వరావు పాల్గొని వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని వెనక జరపాలని డిమాండ్ చేశారు.

## మృత్యువుకు సాక్ష్యంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ కాలువ

**కూలిన రక్షణ గోడలు పట్టించుకోని అధికారులు**

**కూలిన కాలువ రక్షణ గోడలను వెంటనే నిర్మించాలి**

**సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు**

**తేలే రాకేష్ డిమాండ్**

*కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:*

ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిపై కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ సమీపంలోని భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా కూలిపోయిన కాలువ రక్షణ గోడలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాల ని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి.రాకేష్ డిమాండ్ చేశారు.స్థానికులతో కూలిన కాలువ రక్షణ గోడను శనివారం పరిశీలిం చి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తేలే రాకేష్ మాట్లాడుతూ ఈ ప్రధాన ర హదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనా ల రాకపోకలు సాగుతాయని కాలువ రక్ష ణ గోడలు లేకపోవడం వల్ల వాహనదారు లు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కొత్తగా వచ్చే ప్రయాణికులు ఇక్కడ గోడ లేదనే విషయం తెలియక కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అధికారులు,ప్రజా ప్రతిని ధులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవ డం బాధ్యతారాహిత్యమని ఆయన మం డిపడ్డారు.ఏదైనా ప్రాణ నష్టం సంభవించ క ముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రక్షణ గోడల నిర్మాణం చేపట్టా లని, లేనిపక్షంలో పార్టీ తరపున ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని ఎన్. వి.రాకేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సురేష్,నవీన్, వెంకన్న,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.







## యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం.

**సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేసిన..ఎంపీడీవో భాగ్యశ్రీ.**

**ఏన్కూరులో ఉత్సాహంగా ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు**

*ఏన్కూ రు,జనవరి 31,ప్రభాతవార్త :*

యువత తమ క్రీడా ప్రతిభను కనపరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవ కాశం అని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ అన్నారు.తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్..2025..2026 మండల స్థాయి క్రీడా పోటీలు ఏన్కూరు మండలంలో రెండు రోజుల పాటు క్రీడాభిమానులను అ లరింపజేస్తూ ఉత్సాహంగా కొనసాగి ఘనంగా ముగిశాయి.మండల కేంద్రమై న ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల ప్రాంగణం లో అధికారులు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కబడ్డీ..వాలీబాల్.. ఖోఖో..అథ్లెటిక్స్ విభాగాల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించగా..వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు..యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు.వాలీబాల్..కబడ్డీ..ఖోఖో..అథ్లెటిక్స్ విభాగా లలో ప్రతిభ



చూపిన విజేతలకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ తోపాటు..మండల తహసిల్దార్ సిహెచ్.శేషగిరిరావు..మండల విద్యా శాఖ అధికారి నాగిరెడ్డి..వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతులచ్చి రాంనాయక్ లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భం గా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ మాట్లాడుతూ..సీఎం క ప్ పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఎం తగానో ఉపయోగపడుతున్నాయని ఆమె అన్నారు.క్రీడలు యువతలో క్రమ శిక్షణ..ఆత్మవిశ్వాసం..సహనశీలత..నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయ ని ఆమె అన్నారు.యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే..భవిష్య త్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు.క్రీడాకారుల్లో నైపు ణ్యాన్ని వెలికి తీయడానికి నిర్వహించిన ఆటల పోటీలను క్రీడాకారులు సద్వి నియోగం చేసుకోవడం ప్రశంసనీయమని ఆమె అన్నారు.క్రీడాకారులు గెలు పు..ఓటములు సమానంగా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.గ్రామీణ ప్రాం తాల యువత క్రీడల్లో రాణించి జిల్లా..రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపుపొం దాలని ఆమె ఆకాంక్షి ంచారు.ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా సహ కారం అందిస్తోందని ఆమె తెలిపారు.ప్రతిభ గల క్రీడాకారులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు.యువత క్రీడల్లోనూ ప్రతిభను చాటాలని ఆమె అన్నారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు తదు పరి దశలో జరిగే నియోజక వర్గ స్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొని ఏన్కూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వి.ఎ న్.ఏ వాసవి దేవి, తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు,బాలికల హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మా నాయక్,పీఈటీలు రమేషు, శారద,రమేషు,శోభన్, నరసయ్య,వీరన్న,వీర,సునీల్,వివిధ గ్రామాల సర్పం చులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో బిజెపి జెండా ఎగరాలి....

## - పార్టీ అభ్యర్థులతో బిజెపి కీలక సమావేశం..

**సత్తుపల్లి జనవరి 31 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీలో బిజెపి పార్టీకి ప్రజల నుండి రోజురోజుకీ మద్దతు పెరుగుతుందని, ప్రతి అభ్యర్థి పార్టీప్రతినిధిగాబాధ్యతాయుతంగా పనిచేసి, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ గెలుపు ప్రజల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేయాలని కౌన్సిలర్ గా పోటిచేస్తున్న అభ్యర్థులకు పార్టీ ప్రముఖులు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీలోని 22 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో శనివారం ముఖ్య నాయకులు కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారుఎన్నికల్లోఅనుసరించాల్సి నా విధానాలు గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి వివరించి ప్రతి వార్డులో బిజెపి జెండా ఎగరాలని పార్టీ నాయకులు అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థులు సమన్వయంతో ఐక్యంగా ఉంటూ, ఇంటింటా ప్రచారం, సోషల్ మీడియా ప్రచారం, యువత, మహిళా, కార్మిక వర్గాలను ఆకర్షించే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ



గెలుపు దిశగా దూసుకెళ్లాలని పార్టీ ప్రముఖులు అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు ,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ని వీరంరాజు ,సుదర్శన్ మిశ్రా, తడికల మధుసూదన్ రావు జిల్లా కార్యదర్శి పాలనాగ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, ఏం సూరి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ ఎలక్షన్ కన్వీనర్లు, పాలకొల్లు శ్రీనివాస్, పరస రాంబాబు, బాలకృష్ణారెడ్డి, కృష్ణస్వామి, రహమతుల్లా, అశోకు మెరుగు శేషగిరిరావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# 15 ఏళ్ల సేవే గెలుపుకు సోపానం...

## - ఆరో వార్డు కౌన్సిలర్ రంగంలలో తోట సుజల రాణి

**సత్తుపల్లి జనవరి 31 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీకి ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఆరో వార్డు లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న తోట సుజలరాణి, వార్డులో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ తనదైన శైలిలో తిరుగుతున్నారు. 20 సంవత్సరాలుగా రాజకీయ అనుభవం ఉండి ప్రజలకు సేవ చేసు కూఉంటూ వస్తున్న తోటసుజలారాణి ఒకే వార్డులోమూడుసార్లు కౌన్సిలర్గా గెలుపొంది, హ్యాట్రిక్ సాధించిన తోట సుజలా రాణి తిరిగి నాలుగోసారి కౌన్సిలర్గా పోటీకి రంగంలోకే దిగారు. వార్డులో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్



మట్టా దయానంద్ విజయ్ కుమార్ల, జిల్లా మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మ నాగేశ్వరరావు, మల్లు బట్టి విక్రమార్కులసహాయ సహకారాలతో కోట్లాది రూపాయలు విలువైన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేసుకుంటూ వార్డ్ లో ఆడబిడ్డగా మంచి పేరు తెచ్చుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా, ఐదేళ్లపాటు సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గా సుదీర్ఘకాలం రాజకీయ అనుభవంతో, ఎమ్మెల్యే దంపతుల కు అత్యంత సన్నిహితంగా, మహిళా నాయకురాలుగాప్రజల మధ్య ఉంటూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తోట సుజలా రాణి ఓటర్లను వేడుకుంటున్నారు.

# పురపోరు నామినేషన్లన్నీ సక్రమమే

**కల్లూరు, జనవరి 31. ప్రభాతవార్త:**


కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శనివారం పరిశీలన పూర్తికాగా 20 వార్డులకు గాను 159 దాఖలు గాక ఒకే పార్టీలో రెండు నామినేషన్లు దాఖలు చేసిన వారికి సమాచారం అందించి వారి వివరాలు ద్వారా వ్యాలీడ్ నామినేషన్ ను నిర్ధారిస్తూ డూప్లికేట్ ఫైల్స్ 26 తీసివేయగా 133 గా రావడం జరిగిందని పరిగణించినట్లు కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు.



# నకిలీ డాక్టర్ అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన భద్రాచలం సీఐ నాగరాజు



**భద్రాచలం ప్రభాతవార్త :**

ఈనెల 28వ తేదీన భద్రాచలంలోని యూ బి రోడ్ నందు ముత్తవరపు రాజశేఖర్ బాబు అను వ్యక్తి ఎటువంటి అర్హతలు లేకుండా నకిలీ డాక్టర్ పట్టాలతో ఆయుషీ నర్సింగ్ హోం ను నిర్వహిస్తున్నడన్న సమాచారం మేరకు సదరు ఆయుషీ నర్సింగ్ హోం పై డియం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు సదరు హాస్పిటల్ పై జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య అధికారి ( అడిషనల్ డిఎం అండ్ హెచ్ వో) అయిన డా.సైదులు ఆధ్వర్యంలో 1.డా ఏ. రమేష్ చంద్ర, సెక్రటరీ 2. డా. ఎల్. సురేష్ కుమార్, ఐఎంఏ, వైస్ ప్రెసిడెంట్ సభ్యులుగా కూడిన బృందంతో అయూషి నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేశారు. ఇట్టి హాస్పటల్ ను నిర్వహిస్తున్న రాజశేఖర్ బాబు అను వ్యక్తి ఏవిధమైన గుర్తింపు పొందిన వైద్య అర్హతలు గానీ, చెల్లుబాటు అయ్యే మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు గానీ లేకుండా, తాను వైద్యుడినని చెప్పుకొని, తన తల్లి అయిన మాధవి సహకారంతో తన తల్లి పేరు మీద ఆయుష్ నర్సింగ్ హోం హాస్పటల్ ను రిజిస్ట్రేషన్ చేయించుకొని, మాధవికు తన కొడుకు అయిన రాజశేఖర్ డాక్టర్ కాదు అని తనకు తెలిసి కూడా, తన కొడుకు వైద్య వృత్తిని నిర్వహించడానికి మాధవి ప్రోత్సహించి, సహకరిస్తునట్లు, రాజశేఖర్ తప్పుడు రీతిలో అక్రమంగా వైద్య వృత్తిని నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. సదరు తనిఖీ బృందానికి సదరు రాజశేఖర్ ద్వారా సమర్పించబడిన అన్ని సర్టిఫికెట్లు కూడా నకిలీవి అని అట్టి తనిఖీ బృందం ధృవీకరించి అయూషి నర్సింగ్ హోమ్ అక్రమంగా నిర్వహించబడుచున్నదని, తద్వారా ప్రజారోగ్యానికి మరియు రోగుల భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడినదని స్పష్టమైనందున ఈ తీవ్రమైన ఉల్లంఘనలను పరిగణనలోకి తీసుకొని, అయూషి నర్సింగ్ హోమ్ ప్రాంగణాన్ని అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ ఐఎంఏ, భద్రాచలం సమన్వయంతో సీజ్ చేశారు. తదుపరి ఈ విధంగా అక్రమంగా వైద్య వృత్తిని నిర్వహిస్తున్న సంబంధిత వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు చేపట్టుటకు గాను మరియు భవిష్యత్తులో ఇటువంటి అక్రమ వైద్య కార్యకలాపాలు పునరావృతం కాకుండా ప్రజల రక్షణ నిమిత్తం చర్యలు తీసుకొనుటకు గాను, తనిఖీ బృందం భద్రాచలం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అట్టి ఫిర్యాదు పై భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ నాగరాజు మాట్లాడుతూ... అట్టి కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయి ముతవరపు రాజశేఖర్ బాబు అలియాస్ శేఖర్ ని శనివారం అరెస్ట్ చేయడం జరిగిందని,ఇట్టి వ్యక్తిని కోర్ట్ లో హాజరు పర్చడం జరుగుతుందని తెలిపారు. ఈవిధంగా భద్రాచలం పట్టణం లో సరైన డాక్యుమెంటేషన్ లేకుండా నడుస్తున్న ఇతర ఆసుపత్రులు లేదా సరైన లైసెన్స్ లేకుండా ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల గురించి ఎవరికైనా ఇలాంటి సమాచారం తెలిసి ఉంటే, దయచేసి స్థానిక పోలీస్ స్టేషన్ నందు గాని లేదా వైద్య శాఖా వారికి గాని సమాచారం ఇవ్వవలసినదిగా కోరారు.




# మున్సిపాలిటీ పోరులో పార్టీలురెడీ...

## - మున్సిపోల్ రంగంలో పార్టీల అభ్యర్థులు వీరే...

## - త్రిముఖ పోటీ జరగనున్న మున్సిపాలిటీ...

**సత్తుపల్లి జనవరి 31 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలను ఈనెల 11వ తేదీన నిర్వహించ తలపెట్టింది. నామినేషన్ల ప్రక్రియ 30వ తేదీతో ముగియటంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వారు మున్సిపాలిటీల్లో వార్డుల్లోని కౌన్సిలర్లను రంగంలోకి దించడానికి శరవేగంగా ఎంపిక కార్యక్రమాన్ని బుజ్జగింపులతో పూర్తి చేస్తున్నారు. సత్తుపల్లి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ గా ఏర్పడిన దగ్గర్నుంచి ఇప్పటివరకు మూడుసార్లుగా ఎన్నికలు జరగగా, ఈసారి ఈ మున్సిపాలిటీకి నాలుగోసారి ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపాలిటీలో 23 వార్డులలో 28,830 మందిఓటర్లు ఉండగా వీరులో మహిళ ఓటర్లు,15,195, మంది ఆదిక్యం, కాగా పురుష ఓటర్లు 13,635, మంది ఉన్నారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందినవారు పీఠం కైవసం చేసుకోవటానికిప్రతిష్టాత్మకంగాతీసుకున్నారు. పార్టీ పరంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజల్లో మంచి గుర్తింపు ఉండి అర్థ బలం, అంగ బలం, ఉన్న గెలుపు గుర్రాలకి ప్రధాన రాజకీయ పార్టీల చెందినవారు అభ్యర్థులను ఎంపిక చేసి రంగంలోకి దించేందుకు సిద్ధం చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ బిజెపి, పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దించేందుకు సిద్ధం చేయటంతో ఈసారి మున్సిపాలిటీ లోని ఒక వార్డ్ మినహా అన్ని వార్డుల్లో త్రిముఖ పోటీ జరగనుంది.

## - రంగంలోకి దిగనున్న పార్టీ అభ్యర్థులు వీరే....

కాంగ్రెస్ పార్టీ నుండి 1, వార్డుకు మట్టా ప్రసాద్,2, వార్డు,నాయుడు రాధిక,3 వార్డ్ బొంతు సుమలత, 4, వార్డు గ్రాండ్ మోలాలి, 5, వార్డు అ ఖిల్, 6, వార్డ్ తోట సుజలా రాణి, 7, నసీం బేగం, 8, వార్డ్ బండారు శరత్ కుమార్, 9, వార్డ్ జగన్నాథం శ్రీను, 10, వార్డు మట్ట దేవజ్యోతి, 11, వార్డ్ నాగుల మీరా, 12, వార్డు సింగ పోగు నాగలక్ష్మి మ్మ,13, వార్డు ఉప్పు హనుమంతు, 14, వార్డు పింగళి శామ్యూల్,15, వార్డు దూదిపాల రాంబాబు, 16, వార్డ్ జొన్నలగడ్డ శీను, 17, వార్డు చవ్వస్వరూపారాణి,18, వార్డు పరస మాలతి, 19, వార్డు కర్ణాట విజయ్ కుమారి,20, కమల్ బాషా, 21, మందపాటి ప్రభాకర్ రెడ్డి, 22, రెహనా బేగం, 23, వీరవాడ అపర్ణ, లు కాంగ్రెస్ పార్టీనుండిపోటీచేయనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## - బిజెపి నుండి వీరే....

మూడో వార్డు మినహా అన్ని వార్డులలో పార్టీ పోటీ చేనుంది.ఒకటో వార్డు చీకటి వసంతరావు, 2, వార్డు మెరుగు శిరీష,4, వార్డు మంద శివ, 5, వార్డ్ జానబోయిన కార్తీక్, 6, వార్డ్ పులిచర్ల స్వాతి, 7, వార్డు ఆచంట తులసి కృష్ణ, 8, వార్డ్ మెరుగు లక్ష్మి మ్మ, 9, వార్డు విజయ్ బానోతు, 10, వార్డు జొన్నలగడ్డ మమత, 11, వార్డ్ మంద సందీప్, 12, వార్డు ఆశ భాను, 13, వార్డు విశ్వనాధుల హారిక, 14, ఆచంట సుబ్రహ్మణ్యం, 15, వార్డ్ నాగ మోనిక, 16, వార్డ్ జొన్నలగడ్డ నరేష్, 17, వార్డ్ తెనాలి మంజుల, 18, వార్డు వనమా మాధవి, 19, వార్డ్ ఆచంట నాగమణి, 20, వార్డ్ సాయి చంద్ర వర్ధన్, 21, వార్డ్ బానోతు రోశయ్య మిశ్రా, 22, వార్డ్ పామర్తి దేవి ప్రసన్న,23, వార్డు జోనబోయిన అరుణ, లను ఆ పార్టీ రంగంలోకి దించనుంది.

## - బీఆర్ఎస్‌లో కొలిక్కిరాణి అభ్యర్థులు...

బిఆర్ఎస్ పార్టీలో 23 వార్డులకు అభ్యర్థులు ఒక్కొక్క వార్డుకు ఇద్దరూ ముగ్గురు చొప్పున నామినేషన్ లో దాఖలు చేయటంతో ఆ పార్టీ అధిష్టానానికి ఎంపిక చేయటం తలనొప్పిగా తయారయింది. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పార్టీ ప్రముఖులు అభ్యర్థులను బుజ్జగింపు దొరనిలో నిమగ్నం అయ్యారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థులు జాబితా ఖరారు అయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గీయులు పేర్కొంటున్నారు.

## విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు పోటీలు

*నేలకొండపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):*
2026 సీఎం కప్ క్రీడా పోటీలను పురస్కరించుకొని నేలకొండపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న



బోదుల బండ గ్రామం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈనెల 30, 31వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన విద్యార్థుల పోటీ రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్ రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు, బహుమతులు ప్రధానం చేశారు. దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణ కు అందించి దాతృత్వంను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, బోదులబంగ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జునరావు, క్రీడల నిర్వహణ ఆర్గనైజర్ కార్యదర్శి డి.రామకృష్ణ, ప్రభుత్వ పాఠశాల హెచ్.యం నిర్మలకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, వివిధ ప్రభుత్వ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నార

## అంగరంగ వైభవంగా తిరుపతమ్మతల్లి ఇరుముడి కార్యక్రమం

*నేలకొండపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):*
నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం తిరుపతమ్మతల్లి మాలధారణ ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా విజయవంతంగా జరిగింది. 41 రోజులు పాటు అత్యంత భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన తిరుపతమ్మతల్లి మాలదారులు దీక్షను పూర్తి చేసుకున్నారు. మండలం లోని నాచేపల్లి, నేలకొండపల్లి, పైనంపల్లి తదితర గ్రామాలలో మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఇరుముడి సందర్భంగా భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. ప్రతీ ఊరూరా... అమ్మ శరణం... తిరుపతమ్మ శరణం అంటూ శరణుఘోషను వినిపించారు. కొత్తకొత్తూరు గ్రామంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గ్రామ పెద్దలు గుగులోత్ వెంకటి, దీపిక తదితరులు పాల్గొన్నారు. అలాగే, నాచేపల్లి గ్రామంలో సర్పంచ్ మోనిక, తేజావత్ గిరిస్వామి, నెహ్రూ, నరేష్, మహేష్, పుల్లయ్య, నగేష్, గణేష్, సైదులు, సాయి, అంజి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన మండలస్థాయి క్రీడలు

*కూసుమంచి, జనవరి 31 (ప్రభాతవార్త) :*
తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు ప్రతిభ కనబరిచే క్రీడాకారులను వెలికి తీసేందుకు సంకల్పించిన సీఎం కప్పు క్రీడా పోటీలు కూసుమంచి మండలంలో విజయవంతంగా పూర్తి అయ్యాయి. ఈ పోటీలు మండల స్థాయిలో విజయవంతంగా నిర్వహించినట్లు ఎంపీడీవో తాటిపాముల జస్వంత్ కుమార్ తెలిపారు. శనివారం నిర్వహించిన వాలీ బాల్ అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం నిర్వహించిన ఖో ఖో, కబడ్డీ పోటీల్లో విజేతలకు శనివారం పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆటలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని వారికి సూచించారు గెలిచినవారు ఇంకొంచెం వారి యొక్క క్రీడా ప్రతిభకు మెరుగులు దిద్దుకోవాలని ఓడిపోయిన వారు లోపం ఎక్కడ జరిగిందో సరిదిద్దుకొని మరల జరగబోయే పోటీలలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షి ంచారు. ఇప్పటివరకు నిర్వహించిన పోటీలు మండల స్థాయి మాత్రమేనని రానున్న రోజుల్లో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొని విజయం సాధించాలని కోరారు. క్రీడలతో పాటు చదువులో కూడా ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విజయం సాధించిన క్రీడాకారులకు కూసుమంచి సర్పంచ్ కొంద కృష్ణవేణి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, పీడీలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో దేవాలయం నిర్మాణానికి ఎన్ఆర్ఐ దుర్గా రూ.6 లక్షల వితరణ

### అభినందించిన శ్రీ గురు హరిహర మహా క్షేత్రం కమిటీ సభ్యులు, గ్రామస్తులు

*కామేపల్లి, జనవరి 31 (ప్రభాతవార్త):*
మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన ఏలూరి రాధయ్య కుమార్తె ఎన్ఆర్ఐ దుర్గా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురు హరిహర మహా క్షేత్రం కు రూ.6 లక్షలను శనివారం వితరణగా అందజేశారు.స్వగ్రా మంలో నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని సందర్శించి నిర్మాణ కమిటీ కన్వీనర్,స భ్యుల బృందానికి అట్టి డబ్బులను వితరణగా అందజేశారు.అదేవిధంగా ఆలయానికి శాశ్వత నిధి కింద లక్ష రూపాయలను కూడా అందజేయను న్నట్టు ఈ సందర్భంగా పేర్కొన్నారు.దేవా లయ నిర్మాణానికి వితరణ అందజేసిన ఎన్నారై దుర్గా తో పాటు ఆమె తండ్రి రాధయ్యను గురు హరిహర మహా క్షేత్రంకమిటీ శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు.వారిని ఆదర్శంగా తీసుకొని ఆల య నిర్మాణానికి మరికొంతమంది దాత లు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భక్తమండలి కన్వీనర్ గొట్టిపర్తి శివాజీ, నిర్మాణ కమిటీ సభ్యులు దమ్మాలపాటి శివాజీ, భూక్య శ్రీను నాయక్, అజ్మీర హరినాయక్, కేశగాని నాగయ్య, కోటగిరి రాము, ఎర్ర తిరుపతిరావు, నాగేశ్వరరావు, హెచ్ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.







## యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

*కూసుమంచి, జనవరి 31 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలంలో ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా జరుగుతున్న యూరియా సరఫరాను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య శనివారం పరిశీలించారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, జక్కేపల్లి సొసైటీలలో యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించి రైతులకు యాప్





వినియోగించుకునే విధానాన్ని వివరించారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకొని కొనుగోలు చేసిన రైతులతో ఆయన చర్చించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూసుమంచి గ్రామంలోని చెన్ను రవి అనే రైతు తనకు గల 12 ఎకరాల లో వరి సాగు చేశానని 12 కట్టల యూరియా నిన్న కొనుగోలు చేయడం జరిగిందని యాప్ వాడకం చాలా సులభతరంగా సౌకర్యవంతంగా ఉందని, గతంలో యూరియా కొనుగోలుకు పడ్డ ఇబ్బందులు ఏవి లేవని , ఇంటి వద్దనే ఉండి బుక్ చేసుకున్నానని కొనుగోలు కూడా వెంటనే జరిగిందని , వ్యవసాయ శాఖ వారు యాప్ ద్వారా బుక్ చేసుకోవడంలో అవగాహన కల్పించారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని వరి పొలాలను సందర్శించి, బీడపీడలపై అవగాహన కల్పించారు, వరిలో అక్కడక్కడ జింకులోపం గమనించడం జరిగిందని నివారణకు జింక సల్ఫేట్ లీటర్ నీటిలో రెండు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుత వాతావరణంలో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా వేపనూనె, పురుగుమందుల పంపిణీ..

*కూసుమంచి, జనవరి 31 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పెసర పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేసిన పెసర సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రంలో జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా 100శాతం రాయితీతో రైతులకు వేప నూనె, పురుగుమందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ బాబా, రైతులు పాల్గొన్నారు.



# మణుగూరు ఏరియాలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**ప్రతి రోజు 44 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయాలి**

**ఏరియా జిఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 31:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 92 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత నెలలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10.68 లక్షల టన్నులకు గాను 9 లక్షల 78 వేల 932 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన్నట్లు, ఏరియా నుంచి 11 లక్షల 58 వేల 484 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. గత నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 17 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 15 లక్షల 04వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 88 శాతం నమోదైనట్లు తెలిపారు. ప్రతి రోజు మణుగూరు ఏరియాలో 44టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉందని సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించనున్నట్లు పక్క ప్రణాళికతో పనులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, పీకే ఓసి2 ఎక్స్ టెన్షన్ డిప్ సైడ్ ప్రాజెక్టు కు త్వరలోనే వేలం పాటలు జరగనున్నాయని, ఇందు కోసం జెన్కో, సింగరేణి టెండర్లు వేయటం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రమేష్, ఏజీఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, మణుగూరు ఓసి పీవో ఇ.శ్రీనివాస్, ఏజీఎం (ఐ ఈ డీ) సిహెచ్ రాంబాబు, డీజీఎం (ఫైనాన్స్) అనురాధ, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, డివైసిఎంఒ జ్యోతిర్మై, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్న, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అంతర్గత ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలి

**జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన**

**కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాలకు చెందిన సంస్థలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 ప్రకారం తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా సూచించారు. షీ బాక్స్ పోర్టల్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేయని, లేదా ఐసీసీ వివరాలు పోర్టల్ లో నమోదు చేయని సంస్థల పై చట్టప రమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు సంస్థలు , వ్యాపార సంస్థలు , పరిశ్రమలు వెంటనే అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాట్లు చేసి పూర్తి వివరాలు షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు. అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యుల వివరాలు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయం లో అందించాలని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మరియు విద్యా సంస్థల యాజమాన్యాలకు తెలియజేశారు. అధ్యక్షురాలు - సీనియర్ మహిళా ఉద్యోగి, కనీసం ఇద్దరు సభ్యులు - మహిళా హక్కులు / సామాజిక సేవలపై అవగాహన ఉన్న ఉద్యోగులు, బాహ్య సభ్యుడు - ఎన్‌జీఓ / మహిళా సమస్యలపై అనుభవం ఉన్న వ్యక్తి, కమిటీలో కనీసం 50 శాతం మహిళలు ఉండాలి.

## జిల్లా వ్యాప్తంగా 58 మంది బాలకార్మికులకు విముక్తి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 31 ప్రభాతవార్త:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్12 లో భాగంగా జనవరి 1 నుండి 31 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు. బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ 12 బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షి తంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే దయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ 12 నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము, ఆరెస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, సతీష్, శ్రావణ్, రాఘవయ్య, సమ్మిరెడ్డి, లక్ష్మణ్, ఏఎస్సై నాగయ్య, పీసీలు మల్లికాంబ, రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# డెత్ సర్టిఫికెట్ కోసం రైతు పోరాటం





**నాన్‌అవైలబిలిటీ పేరిట నయవంచన....?**

**కొడుపుంజులవాగు గ్రామపంచాయతీపై తీవ్ర ఆరోపణలు**



నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ అందించారు

**పాల్వంచ టౌన్,జనవరి 31, ప్రభాతవార్త** పాల్వంచ మండల పరిధిలోని కొడుపుంజుల వాగు గ్రామపంచాయతీలో చోటుచేసుకున్న అవకతవకలపై వెలువడిన వార్తా కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు వివరకు బాధితుడికి నాన్‌అవైలబిలిటీ సర్టిఫికెట్ అందజేశారు. అయితే ఈ సర్టిఫికెట్ పొందడానికే తీవ్ర అవస్థలు పడ్డామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు భూక్య సాములు తండ్రి మృతి చెందిని మూడేళ్లు గడుస్తున్నా, గ్రామపంచాయతీ కార్యాలయంలో మరణ ధ్రువీకరణ నమోదు చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి సంవత్సరం జనన–మరణ ధ్రువీకరణలు నిర్వహించాల్సిన పంచాయతీ అధికారులు ఆ సమయంలో తమ బాధ్యతలు నిర్వర్తించి ఉంటే, ఈ రోజు బాధితుడికి ఇంతటి నష్టం కలిగేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వార్త కథనానికి స్పందించిన నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ చొరవతో నాన్‌అవైలబిలిటీ సర్టిఫికెట్ అందించినప్పటికీ, తండ్రి మరణానంతరం అప్పుడే ఈ సర్టిఫికెట్ ఇచ్చి ఉంటే రైతుకు తీరని నష్టం తప్పేదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.డెత్ సర్టిఫికెట్ కాకుండా నాన్ అవైలబిలిటీ కోసమే ఇంతటి నయవంచన జరగడం పంచాయతీ నిర్వాహక వ్యవస్థపై అను మానాలను పెంచుతోంది.గ్రామపంచాయతీ నిర్లక్ష్యంతో బాధితుడు గత మూడు సంవత్సరాల్లో రైతుబంధు పథకం కింద సంవత్సరానికి ..10,000 చొప్పున మొత్తం ..30,000, అలాగే పీఎం కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ..6,000 చొప్పున ..18,000 నష్టపోయి, మొత్తం దాదాపు ..48,000 రూపాయల ఆర్థిక నష్టం చవిచూశాడు.శనివారం నాడు అందించిన నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్‌తో పాటు ఇప్పుడు డెత్ సర్టిఫికెట్ పొందేందుకు మరో 45 రోజులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తండ్రి మృతితో కుంగిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన పాలన వ్యవస్థే శిక్షగా మారిందని బాధితుడు వాపోతున్నాడు.ఈ ఘటనకు కారకులైన గత, ప్రస్తుత గ్రామపంచాయతీ సెక్రటరీలపై ఇప్పటివరకు మండల స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ విషయమై ఎంపీడీవో, ఎంపీఓలను వివరణ కోరేందుకు పలుమార్లు ప్రయత్నించినా స్పందన లేకపోవడం పేదవాడి గోడును పట్టించుకునే అధికారులు లేరా? అనే ప్రశ్నకు దారి తీస్తోంది.ప్రజలకు సేవ చేయాల్సిన గ్రామపంచాయతీ వ్యవస్థ,బాధిత కుటుంబానికి దోపిడీకి ప్రతిరూపంగా మారిందా?"గుడిలో దేవుడు వరమిచ్చినా.. పూజారి ప్రసాదం ఇవ్వనట్టుగా" పంచాయతీ నిర్వాహక తీరు ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని,బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పదవీ విరమణ పొందిన జిఎంకు సన్మానం

**కొత్తగూడెం, జనవరి 31 ప్రభాతవార్త:**



పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును శనివారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఐ!!పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్(పి!!పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈ!!ఎం) ఎం.తిరుమల రావు, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరక్టర్లు మాట్లాడుతూ... సుమారు 37 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో శ్రీ ఎం.సుబ్బారావు గారు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, ఫైనాన్స్ విభాగం లో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటీ) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే. సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్!!పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ !! సిఎస్ఆర్ జీ.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ !! ఆర్‌సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్‌పి) పి.ఎలిషా, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐ!!పిఎం) సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం. రామనాధం, జిఎం(ఈ!!ఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు,జిఎం(పి!!పి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతా రామం, హెచ్‌ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పాల్గొన్నారు.